# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక

అమలాపురం | సంపుటి : 10 సంచిక : 126 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | గురువారం 26 జూన్ 2025 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:10 Issue : 126 26-06-2025 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-


## ఏపీలో అంగన్వాడీలకు గుడ్ న్యూస్..
## వారికి నెలకు రూ.11,500



అమరావతి జూన్ 03 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఏపీలో మినీ అంగన్వాడీలకు శుభవార్త. వారిని ప్రధాన అంగన్వాడీలుగా అప్ గ్రేడ్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రధాన అంగన్వాడీలకు రూ.11,500 గౌరవ వేతనం అందించనుంది. ప్రస్తుతం మినీ అంగన్వాడీలకు రూ.7 వేలు వేతనం అందుతోంది. కాగా, కొత్తగా 4,687 మంది సహాయకులను నెలకు రూ.7,000 జీతం చెల్లించి నియమించనుంది. ఇందుకోసం ప్రభుత్వానికి రూ.64.67 కోట్ల ఖర్చు కానుంది.



# నింగిలోకి వెళుతున్న శుభాంశు శుక్లా...

- స్పేస్ క్రాఫ్ట్ లోపల నుంచి తొలి ఫొటో ఇదిగో
- నలభై ఏళ్ల తర్వాత అంతరిక్షంలోకి భారతీయుడు
- రాకేశ్ శర్మ తర్వాత అంతరిక్షంలోకి వెళ్తున్న రెండో భారతీయుడు
- యాక్సియమ్-4 మిషన్‌లో భాగంగా పక్షం రోజుల పాటు యాత్ర
- అంతరిక్షంలోకి మామిడి తాండ్ర, పెసరపప్పు హల్వా, క్యారెట్ హల్వా తీసుకెళ్లిన శుక్లా
- 14 రోజుల పాటు అంతరిక్ష కేంద్రంలో పరిశోధనలు
- సూక్ష్మ గురుత్వాకర్షణలో మెంతి, పెసర వంటి విత్తనాలు మొలకెత్తే తీరుపై అధ్యయనం






భారతదేశ అంతరిక్ష యాత్ర చరిత్రలో మరో సువర్ణాధ్యాయం లిఖించబడనుంది. సుమారు నాలుగు దశాబ్దాల సుదీర్ఘ విరామం అనంతరం, భారత వాయుసేనకు చెందిన గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా అంతరిక్షంలోకి అడుగుపెట్టనున్నారు. ఈ చరిత్రాత్మక ఘట్టం కోసం యావత్ భారతదేశం ఉత్కంఠగా ఎదురుచూస్తోంది. శుభాన్షు శుక్లా, మరో ముగ్గురు అంతర్జాతీయ వ్యోమగాములతో కలిసి స్పేస్‌ఎక్స్ వ్యోమనౌకలో ఈరోజు మధ్యాహ్నం 12:01 గంటలకు అంతరిక్షయానం ప్రారంభించనున్నారు. ఈ ప్రయోగానికి సంబంధించిన తొలి దృశ్యాలు ఇప్పటికే టీవీ తెరలపై ప్రసారమవుతున్నాయి. వ్యోమనౌకలో పూర్తి సన్నద్ధతతో ఉన్న శుక్లా, ఇతర సిబ్బంది కనిపిస్తున్నారు. ఈ ప్రయోగాన్ని అమెరికాలోని ఫ్లోరిడాలో ఉన్న నాసాకు చెందిన కెన్నెడీ స్పేస్ సెంటర్‌లోని లాంచ్ కాంప్లెక్స్ 39ఏ నుంచి చేపట్టనున్నారు. 1969లో నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ చంద్రుడిపైకి వెళ్లిన అపోలో 11 మిషన్‌ను కూడా ఇదే ప్రయోగ వేదిక నుంచి ప్రయోగించడం విశేషం. స్పేస్‌ఎక్స్ ఫాల్కన్-9 రాకెట్, క్రూ డ్రాగన్ వ్యోమనౌకను నింగిలోకి మోసుకెళ్లనుంది. 1984లో సోవియట్ యూనియన్ మిషన్‌లో భాగంగా

- తరువాయి 2లో..



## ఎమర్జెన్సీ చీకటి ఘట్టం, ఏ భారతీయుడూ మర్చిపోడు : మోదీ

### ఎమర్జెన్సీ విధించి నేటికి 50 ఏళ్లు

### ఈ రోజును 'సంవిధాన్ హత్యా దివస్'గా జరుపుకుంటున్నామన్న మోదీ

### నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని విమర్శ

భారతదేశ చరిత్రలో ఎమర్జెన్సీ ఒక చీకటి అధ్యాయమని, ఆ రోజులను ఏ భారతీయుడూ మరిచిపోలేరని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఇందిరా గాంధీ ప్రభుత్వం దేశంలో ఎమర్జెన్సీ విధించి నేటికి సరిగ్గా 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. ఈ రోజును దేశ ప్రజలతో పాటు తాము కూడా 'సంవిధాన్ హత్యా దివస్'గా పరిగణిస్తున్నామని తెలిపారు.

ఎమర్జెన్సీ కాలంలో నాటి పాలకులు భారత రాజ్యాంగంలో

- తరువాయి 2లో..



## ఒకప్పుడు దావోస్ వెళతామంటే...
## వద్దని సలహా ఇచ్చేవారు : చంద్రబాబు

- విజయవాడలో ఫిక్కీ జాతీయ కార్యవర్గ సమావేశం
- ముఖ్య అతిథిగా హాజరైన సీఎం చంద్రబాబు
- గతంలో పారిశ్రామికవేత్తలతో మాట్లాడటానికి నేతలు వెనుకాడేవారన్న సీఎం
- పీవీ నరసింహారావు ప్రపంచీకరణ నిర్ణయంతో దేశ ఆర్థిక వ్యవస్థ మెరుగుపడిందని వ్యాఖ్య
- ప్రభుత్వ విధానాలు పరిశ్రమలకు అనుకూలంగా ఉన్నాయని ఫిక్కీ కితాబు

అమరావతి జూన్ 25 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి ఏపీ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, పరిశ్రమలకు అనుకూలమైన వాతావరణం కల్పిస్తోందని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఫిక్కీ) ప్రశంసించింది. విజయవాడలో ఈరోజు జరిగిన ఫిక్కీ జాతీయ కార్యవర్గ సమావేశంలో ఈ మేరకు ప్రతినిధులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫిక్కీ ప్రతినిధులు ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికారు. సమావేశంలో ఫిక్కీ ప్రతినిధులు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న పారిశ్రామిక విధానాలు, తీసుకుంటున్న చర్యలు పరిశ్రమల

- తరువాయి 2లో..

## హైదరాబాద్ బ్రౌన్ ఫీల్డ్ సిటీ.. అమరావతి గ్రీన్ ఫీల్డ్ సిటీ : చంద్రబాబు

విజయవాడ, జూన్ 25 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

హైదరాబాద్ బ్రౌన్ ఫీల్డ్ సిటీ.. అమరావతి గ్రీన్ ఫీల్డ్ సిటీ అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఇవాళ విజయవాడలో భారత వాణిజ్య పరిశ్రమల సమాఖ్య నేషనల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఏర్పాటు చేసిన సమావేశంలో

- తరువాయి 2లో..






## ఇకపై ప్రతిరోజూ ప్రజలు, కార్యకర్తలతో మాట్లాడి ఫీడ్ బ్యాక్ తీసుకుంటాం: మంత్రి లోకేశ్

- జులై 2 నుంచి ప్రభుత్వ విజయాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని కేడర్‌కు లోకేశ్ పిలుపు
- తల్లికి వందనం, మెగా డీఎస్సీ వంటి హామీల అమలు ప్రస్తావన
- అహంకారం వీడి, ఓర్పు సహనంతో ప్రజా సమస్యలు పరిష్కరించాలని సూచన
- రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా కూటమి ఏర్పాటు అన్న మంత్రి
- ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తామన్న లోకేశ్



అమరావతి జూన్ 25 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

రాష్ట్రంలో నూతనంగా కొలువుదీరిన కూటమి ప్రభుత్వ విజయాలను జులై 2వ తేదీ నుంచి ప్రతి ఇంటికీ చేరవేయాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మచిలీపట్నంలో నిర్వహించిన ఉత్తమ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన ఏ ఒక్క కార్యకర్తను విస్మరించేది లేదని, వారి సేవలను తప్పనిసరిగా గుర్తిస్తామని ఈ సందర్భంగా లోకేశ్ హామీ ఇచ్చారు. ఇకపై పార్టీ అధినేత చంద్రబాబు, తాను ప్రతిరోజూ ఐదుగురు ప్రజలు, ఐదుగురు కార్యకర్తలతో నేరుగా మాట్లాడి ప్రభుత్వ కార్యక్రమాల అమలు తీరు, పార్టీ అంతర్గత సమస్యలపై ఫీడ్‌బ్యాక్ తీసుకుంటామని లోకేశ్ వెల్లడించారు. "కమ్యూనికేషన్ గ్యాప్ వల్ల కొన్ని సమస్యలు తలెత్తుతున్నాయి. పార్టీ సంస్థాగత విషయాలు, సమస్యలపై చంద్రబాబుతో ఎప్పటికప్పుడు చర్చిస్తున్నాను. పది నిర్ణయాల్లో ఒక తప్పు జరిగే అవకాశం ఉంటుంది. అలాంటి పొరపాట్లు జరిగినప్పుడు వివిధ స్థాయిల్లోని నాయకుల ద్వారా మా దృష్టికి తీసుకువస్తే వాటిని సరిదిద్దుకుంటాం" అని ఆయన అన్నారు. గత ఎన్నికలకు ముందు నిర్వహించిన బాబు సూపర్%-%6, బాబు షుర్యూరిటీ%-%భవిష్యత్తుకు గ్యారంటీ వంటి కార్యక్రమాలతో పాటు ఎన్నికల అనంతరం చేపట్టిన మన టీడీపీ, సభ్యత్వ నమోదు కార్యక్రమాల్లో కార్యకర్తలు చురుగ్గా పాల్గొన్నారని ప్రశంసించారు. పార్టీ కార్యకలాపాలను డిజిటల్ విధానంలో ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో అనుసంధానించి పనిచేసిన వారిని గుర్తించాలన్నదే తమ పార్టీ విధానమని స్పష్టం చేశారు.

అధికారంలోకి వచ్చాక కూడా కేడర్‌ను మరువకుండా

- తరువాయి 2లో..



## బంగాళాఖాతంలో అల్పపీడనం..

### ఉత్తర కోస్తాలో భారీ వర్ష సూచన

విశాఖపట్నం జూన్ 25 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

విశాఖపట్నంలోని తుఫాను హెచ్చరిక కేంద్రం (బుధవారం) బంగాళాఖాతంలో రాబోయే 24 గంటల్లో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని



ఎమర్జెన్సీ ఒక చీకటి అధ్యాయం, రాజ్యాంగ ద్రోహం: డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

వార్త 2లో..

జనరల్ న్యూస్
https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం దినపత్రిక

# సంపాదకీయం

## ఆ 'చీకటి' కోణానికి మరోవైపు...

**1975 జూన్ 25**న భారతదేశంలో ఎమర్జెన్సీ విధించబడింది. ఈ సంవ త్సరానికి యాభై ఏళ్ళు పూర్తయ్యింది! నిజానికి **1962** నుండి **1968** వరకూ మన దేశంలో ఎమర్జెన్సీ విధించబడిన విషయం మనకెవ్వరికీ తెలీదు. చైనా యుద్ధం వల్ల ఆనాటి ప్రెసిడెంట్ సర్వే పల్లి రాధాకృష్ణన్ దేశంలో అత్యాయిక పరిస్థితిని విధించారు.

అలాగే 1971 నుండి '77 వరకూ బంగ్లాదేశ్ యుద్ధ సమయంలో వి.వి. గిరి అత్యాయిక స్థితి విధించారు. అంటే ఇందిరాగాంధీ మొట్ట మొదటిసారి ప్రమాణస్వీకారం చేసిన 1966లోనూ, రెండవ సారి ప్రధానైన 1971లోనూ మనదేశం అత్యవసర పరిస్థితు ల్లోనే ఉంది. అయితే ప్రజల మీద ఆ పరిస్థితి ప్రభావం లేదు.

1975లో మొదటిసారి అంతర్గత ఎమర్జెన్సీ విధించ బడింది. అత్యంత వివాదాస్పద నిర్ణయం తీసుకున్న ఇందిరా గాంధీ మీద ఆ 'మచ్చ' ఇప్పటికీ తొలగిపోలేదు. అయితే 1975 నాటి పరిస్థితులు, రాజకీయాలు ఒకసారి జ్ఞాపకం చేసుకుందామని ఈ చిన్న ప్రయత్నం.

### పాలనకు అవరోధాలు

1966 జనవరి 24న ఇందిరాగాంధీ భారత ప్రధాని అయ్యారు. సోషలిస్టు భావాలున్న ఇందిరకు, కేపిటలిస్ట్ భావ జాలాన్ని బలపరిచే మొరార్జీ దేశాయ్ వంటి నాయకుల నుంచి అడుగడుగునా అవరోధాలు ఎదురవుతూనే వచ్చాయి.

1962లో నెహ్రూ నాయకత్వంలో 361 సీట్లు గెలిచిన కాంగ్రెస్, 1967లో ఇందిర నాయకత్వంలో 243 స్థానాలతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఏదైనా సంపూర్ణ చికిత్స చేస్తే గానీ కాంగ్రెస్ నిలబడే అవకాశాలు కన్పించటం లేదు.

ఆ సమయంలో ప్రధాని ఇందిర తన తండ్రి నెహ్రూ సంకల్పించి, అమలు చేయలేకపోయిన 'ఆవడి' కాంగ్రెస్ తీర్మానాలను దులిపి బయటకు తీసింది. ఉప ప్రధాని మొరార్జీ చేతుల్లో ఉన్న ఆర్థిక శాఖను తనే తీసేసుకుంది (ఫలితంగా మొరార్జీ ఉప ప్రధాని పదవికి రాజీనామా చేసేశారు). వెంటనే బ్యాంకుల జాతీయీకరణను ప్రకటించింది ఇందిరాగాంధీ. 1969 జూలై 15 నాటికి రూ. 50 కోట్లు మించి డిపాజిట్లున్న 14 బ్యాంకులను ప్రభుత్వపరం చేస్తూ ఆర్డినెన్స్ జారీ అయింది. 'దారిద్ర్యాన్ని తొలగిద్దాం' (గరీబీ హఠావో) నినాదంతో సొంత ఎజెండాను అమలుచేయటం ప్రారంభించింది.

కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలు రచ్చకెక్కాయి. ఇందిర తెచ్చిన 'బ్యాంకుల జాతీయీకరణ' ఆర్డినెన్సును సుప్రీంకోర్టు కొట్టివేసింది. రాజభరణాలు (ప్రివీ పర్సులు) రద్దు చేస్తూ ఇందిర తీసుకున్న నిర్ణయాన్ని లోక్‌సభ ఆమోదించినా... రాజ్య సభలో పాస్ కాలేదు. మరోపక్క దేశాన్ని మిలిటరీ స్వాధీనం చేసుకుంటుందన్న పుకార్లు బలంగా వ్యాపించాయి. ఇక, 1974లో గుజరాత్‌లోని ఒక ఇంజినీరింగ్ కాలేజీలో హాస్టల్ మెస్ ఛార్జీల పెంపుదలను వ్యతిరేకిస్తూ ప్రారంభమైన విద్యార్థుల ఆందోళన... అప్పటి గుజరాత్ ముఖ్యమంత్రి చిమన్‌భాయ్ పటేల్ (కాంగ్రెస్) వ్యతిరేక ఉద్యమంగా రూపాంతరం చెందింది. పైకి ఈ ఉద్యమం చిమన్‌భాయ్ పటేల్‌కు వ్యతిరేకంగా జరుగుతున్నట్లు కనిపించినప్పటికీ, వాస్తవంగా ఇది ఇందిరా గాంధీ వ్యతిరేక ఉద్యమమే!

సాక్షాత్తూ జయప్రకాశ్ నారాయణ్ రంగంలోకి దిగడంతో, దాని విలువ విపరీతంగా పెరిగింది. ఏనాడూ ఏ పదవీ ఆశించని ఈ గాంధేయ విప్లవకారుడు... గుజరాత్ ఉద్యమంలోకి రావటంతో ఇందిరకు కష్టాలు ప్రారంభమయ్యాయి. సరిగ్గా గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెల్లడవు తున్న 1975 జూన్ 12 నాడే... ఇందిర శిబిరంలో మరో బాంబు పేలింది. రాయబరేలీ నుంచి లోక్‌సభకు ఎన్నికైన ఇందిరా గాంధీ ఎన్నిక చెల్లదని అలహాబాద్ హైకోర్టు తీర్పిచ్చింది. జయప్రకాశ్ నారాయణ్, మొరార్జీ వంటి అగ్ర నాయకులు ఇందిర వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీ రామ్‌లీలా మైదానంలో జరిగిన భారీ బహిరంగ సభలో జయ ప్రకాశ్ నారాయణ్ మాట్లాడారు. అర్హత కోల్పోయిన ప్రస్తుత ప్రభుత్వ ఉత్తర్వులను పాటించవద్దని మిలిటరీ, పోలీసులకు పిలుపునిచ్చారు. విద్యార్థులు కాలేజీలకు వెళ్ళడం మానేసి, మరో స్వాతంత్ర్య పోరాటంలోకి దూకాలన్నారు.

### రాజ్యాంగానికి లోబడే...

1975 జూన్ 25 అర్ధరాత్రి, ఆర్టికల్ 352(1) అనుసరించి భారత రాష్ట్రపతి 'ఫక్రుద్దీన్ అలీ అహ్మద్' దేశంలో అత్యవసర పరిస్థితి అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్రపతికి ఇందిర అత్యవసర స్థితిని సిఫార్సు చేసిన ఉత్తరంలోనే క్యాబినెట్ నిర్ణయం తీసుకోకుండానే ఈ సిఫార్సు చేస్తున్నాననీ, ఆ విధంగా చేయడం కూడా బిజినెస్ రూల్స్ ప్రకారం రూల్%–%12కి లోబడే చేస్తున్నాననీ ఆమె పేర్కొన్నారు. రేపు తెల్లవారగానే క్యాబినెట్ మీటింగ్ పెడుతున్నానని కూడా ఆ లేఖలో ప్రస్తావించారు. ఆ విధంగా రాజ్యాంగానికి లోబడే అత్యవసర స్థితి ప్రకటించబడింది. ఎమర్జెన్సీ ప్రకటించిన నెల రోజుల్లోపే... అంటే 1975 జూలై 23న లోక్‌సభ ఎమర్జెన్సీ నిర్ణయాన్ని ఆమోదించింది.రెండు రోజుల చర్చ తర్వాత 336 మంది అనుకూలంగానూ, 59 మంది వ్యతిరేకంగానూ ఓటు చేశారు. ఇప్పటికీ అదొక చీకటి రాజ్యమనీ, ఆమె ఒక నియంత అనీ, రాజ్యాంగాన్ని తుంగలో తొక్కిందనీ, ఆమె వ్యతిరేకులు అంటూనే ఉంటారు. రాజ్యాంగంలోంచే ఆర్టికల్ 352 తీయ బడిందనీ, ఆ అధికరణం ప్రకారం ఎమర్జెన్సీ ప్రకటించటం రాజ్యాంగ విరుద్ధమెలా అవుతుందనీ నాలాంటి వాళ్ళకనిపించినా... కాంగ్రెస్ పార్టీయే 'సారీ' చెప్పాక అది తప్పే అయి వుంటుంది అనుకుని... ఇక మాట్లాడలేదు!

యశపాల్ కపూర్ అనే 'ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ' తన రాజీనామాను ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియాకు జనవరి 13న పంపించాడు. 1971 జనవరి 25న ప్రెసిడెంట్ ఆమోద ముద్ర పడింది. ఆ ఉత్తర్వుల్లోనే జనవరి 14 నుంచి అతను ఉద్యోగంలో లేడని స్పష్టంగా ఉంది (విత్ రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్). అయినా 25కి ముందే ఆయన ఇందిర తరఫున పార్టీ మీటింగుల్లో పాల్గొన్నాడని ప్రధాని పదవి రద్దయిపోయింది. సుప్రీంకోర్టులో జస్టిస్ కృష్ణయ్యర్ వంటి జడ్జి 'స్టే' ఇచ్చినా "లెక్క చేయం... నువ్వు రాజీనామా చేయాల్సిందే" అనటం అంత పెద్ద నాయకుల స్థాయికి తగుతుందా? సరే... ఎమర్జెన్సీ ఎత్తేయటం, ఎన్నికలకు పిలుపు నివ్వటం, ఆ ఎన్నికల్లో ఇందిరా గాంధీ పార్టీ ఓడిపోవటం... నిశ్శబ్దంగా అధికార మార్పిడి జరిగిపోవటం... ఈ చర్యలు కూడా ఆవిడ నియంతృత్వంలో భాగమేనా? దేశమంతా చీకటి పాలనకు వ్యతిరేకంగా ఓటువేస్తే, అప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌గా ఉన్న మన రాష్ట్రంలో ఇందిర 42 సీట్లకు 41 సీట్లు ఎలా గెలిచింది! మనకి చీకటంటే అంత ఇష్టమా? అలాగే తమిళనాడు, కేరళ... దక్షిణ భారతంపై ఆ చీకటి ప్రభావం ఎందుకు చూపలేదు? ఎమర్జెన్సీని దేశప్రజలు అధిక శాతం వ్యతిరేకించారు. కానీ ఎమర్జెన్సీ విధించకుండా 1975 జూన్ 26 తర్వాత... కనీసం ఒక్కరోజైనా ఆమె పరిపాలించగలిగేదా? ఇందిరకు ఉన్న ప్రత్యామ్నాయాలు పరిమితం. ఒకటి: రాజీనామా చేసి రాజకీయాల నుండి తప్పుకోవడం, రెండు: పార్లమెంటును రద్దుచేసి వెంటనే ఎన్నికలకు పోవడం. ఇప్పటివరకూ ప్రధానమంత్రుల్ని దింపేయటం, ప్రధాన మంత్రులను చేయటం పార్లమెంటులో జరిగింది గానీ... రోడ్ల మీద ధర్నాలు, ఊరేగింపుల వల్ల జరిగితే ఇక పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి అర్థం ఏముంటుంది? 1952 నుంచి ఇప్పటి వరకూ ఏ ఎన్నికల్లోనూ ఏ పార్టీ కూడా 50% ఓట్లు సంపాదించి గెలవలేదు. 1984లో ఇందిర హత్యానంతరం 404 లోక్‌సభ సీట్లు గెలిచినప్పుడు కూడా కాంగ్రెస్‌కు పోలైన ఓట్లు 50% లేవు. అలాంటిది, ఒక 'స్టే' చెయ్యబడ్డ, పూర్తిగా టెక్నికల్ అయిన కోర్టు తీర్పును అడ్డు పెట్టుకొని ప్రధాని గద్దె దిగాలంటే... ఎలాంటి దృష్టాంతం (ప్రిసిడెంట్) ఏర్పడుతుంది? స్వతంత్ర, జన్‌సంఘ్ వంటి క్యాపిటలిస్టు పార్టీలు సోషలిస్టు ఇందిరను ఎలాగైనా దింపె య్యాలి అనుకున్నప్పుడు... లొంగిపోవాలా? తిరగబడాలా? ఇందిరా గాంధీ తిరగబడింది. పర్యవసానంగా ఎన్నికల్లో ఓడిపోయింది. పరస్పర విరుద్ధ సిద్ధాంతాలు కలిగిన వారందరూ కలిసి రెండు ఏళ్ళలో ఏం పరిపాలన చేశారో కూడా దేశం చూసింది. 'ఇందిరా కో బులావో, దేశ్ కో బచావో' (ఇందిరను పిలవండి, దేశాన్ని కాపాడండి) అంటూ 1980లో మళ్ళీ ఆమెనే పిలిచి ప్రధాన మంత్రిని చేశారు. (ఇప్పటికీ 352 ఆర్టికల్ చిన్న సవరణతో అలాగే ఉంది. అంతర్గత అలజడులు (ఇంటర్నల్ డిస్టర్బెన్స్)కు బదులుగా సాయుధ తిరుగుబాటు (ఆర్మ్‌డ్ రెబెలియన్) అని సవరించడం గమనార్హం!)

# ఎమర్జెన్సీ ఒక చీకటి అధ్యాయం, రాజ్యాంగ ద్రోహం: డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

**ఎమర్జెన్సీ భారత చరిత్రలోనే అత్యంత చీకటి అధ్యాయమన్న పవన్**
**నాటి కాంగ్రెస్ ప్రభుత్వ అధికార దాహానికి నిదర్శనమని విమర్శ**
**రాజ్యాంగానికి ద్రోహం, ప్రజాస్వామ్యానికి అపహాస్యం జరిగిందని వ్యాఖ్య**
**ఈ దినాన్ని 'సంవిధాన్ హత్య దివస్'గా పాటిస్తున్నట్లు వెల్లడి**



అమరావతి జూన్ 25 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఎమర్జెన్సీ ఒక చీకటి అధ్యాయమని ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. ఇది కేవలం రాజకీయ ఘటన మాత్రమే కాదని, రాజ్యాంగానికి జరిగిన ఘోర ద్రోహమని ఆయన పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను అపహాస్యం చేయడమేనని, నాటి కాంగ్రెస్ నాయకత్వపు అధికార దాహానికి నిదర్శనమని జనసేనాని తీవ్రంగా విమర్శించారు. ఎమర్జెన్సీ విధించి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా పవన్ 'ఎక్స్' (గతంలో ట్విట్టర్) ద్వారా స్పందించారు. "పత్రికల గొంతు నొక్కేశారు. ప్రతిపక్షాల స్వరం అణచివేశారు. ప్రాథమిక హక్కులను కాలరాశారు. లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్, అటల్ బిహారీ వాజ్‌పేయి, ఎల్.కె. అద్వానీ, జార్జ్ ఫెర్నాండెజ్, మొరార్జీ దేశాయ్ వంటి ఎందరో మహానాయకులను ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నిలబడినందుకు జైళ్లలో నిర్బంధించారు" అని పవన్ కల్యాణ్ గుర్తుచేశారు. "ఈ రాజ్యాంగ ద్రోహానికి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా నిరంకుశత్వానికి వ్యతిరేకంగా నిర్భయంగా నిలబడి మన ప్రజాస్వామ్య గౌరవాన్ని నిలబెట్టిన వారి త్యాగాలను స్మరించుకుంటూ 'సంవిధాన్ హత్య దివస్' పాటిస్తున్నాం. అణచివేతకు వ్యతిరేకంగా నిలబడిన నాయకుల త్యాగాలను, గొంతులు నొక్కేయబడిన లక్షలాది మంది ఆవేదనను మనం గుర్తుంచుకోవాలి. రాజకీయాల పేరుతో మన రాజ్యాంగంతో రాజీపడే ఏ ప్రయత్నాన్నైనా ఈ రోజు కూడా మనం అప్రమత్తంగా ఎదుర్కోవాలి" అని పవన్ కల్యాణ్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు.

# నింగిలోకి వెళుతున్న శుభాంశు శుక్లా...

వింగ్ కమాండర్ రాకేశ్ శర్మ అంతరిక్షంలోకి వెళ్లిన తర్వాత, ఆ ఘనత సాధించనున్న రెండో భారతీయుడిగా శుక్లా చరిత్ర సృష్టించనున్నారు. భారత వాయుసేన పైలట్ అయిన శుక్లా, ఈ యాత్ర కోసం పూర్తి ఆరోగ్యంగా ఉండేందుకు నెలరోజులకు పైగా క్వారంటైన్‌లో ఉన్నారు. యాక్సియమ్-4 మిషన్ గా పిలుస్తున్న ఈ యాత్రలో గ్రూప్ కెప్టెన్ శుక్లాతో పాటు పోలాండ్‌కు చెందిన స్లావోస్జ్ ఉజ్నాన్స్కి-విస్నివ్స్కీ, హంగేరీకి చెందిన టిబోర్ కాపు మిషన్ స్పెషలిస్టులుగా వ్యవహరించనుండగా, అమెరికాకు చెందిన పెగ్గీ విట్సన్ కమాండర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తారు. ఈ నలుగురు సభ్యుల బృందం తమ పక్షం రోజుల (రెండు వారాలు) యాత్రలో మొత్తం 60 శాస్త్రీయ ప్రయోగాలు నిర్వహించనుంది. వీటిలో ఏడు ప్రయోగాలను భారతీయ పరిశోధకులు ప్రతిపాదించడం గమనార్హం. వాస్తవానికి ఈ యాక్సియమ్-4 ప్రయోగం పలుమార్లు వాయిదా పడుతూ వచ్చింది. వాతావరణ సమస్యలు, సాంకేతిక లోపాలు వంటి వివిధ కారణాల వల్ల ప్రయోగ తేదీలు ఆరు సార్లు వాయిదా పడ్డాయి. నాసా ప్రకటించిన ఆరవ వాయిదా అయిన జూన్ 25న (ఈరోజు) ఎట్టకేలకు ఈ ప్రయోగం జరగుతోంది. ఇటీవల మీడియాతో మాట్లాడుతూ, గ్రూప్ కెప్టెన్ శుక్లా తన భావాలను పంచుకున్నారు. "నేను కేవలం పరికరాలను, ఉపకరణాలను మాత్రమే కాదు, వందకోట్ల మంది భారతీయుల ఆశలు, కలలను కూడా మోసుకెళ్తున్నాను" అని ఆయన అన్నారు. ఈ మాటలు భారత ప్రజల ఆకాంక్షలకు అద్దం పడుతున్నాయి. రాష్ట్రపతి, ప్రధాని ప్రశంసలు ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్పందిస్తూ, "భారత్ నుంచి గ్రూప్ కెప్టెన్‌గా వెళ్లిన శుభాంశు శుక్లా భారత అంతరిక్ష చరిత్రలో ఒక నూతన అధ్యాయాన్ని లిఖించారు. మీ ప్రయాణం పట్ల దేశం మొత్తం గర్వంగా, సంతోషంగా ఉంది. మీరు, యాక్సియం-4 మిషన్‌లోని ఇతర దేశాల వ్యోమగాములు 'వసుధైక కుటుంబం' అనే భావనను మరోసారి ప్రపంచానికి చాటిచెప్పారు. నాసా, ఇస్రో మధ్య నెలకొన్న శాశ్వత భాగస్వామ్యానికి ఈ మిషన్ అద్దం పడుతోంది. ఈ యాత్ర సంపూర్ణంగా విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నాను. అంతరిక్ష కేంద్రంలో వ్యోమగాములు నిర్వహించే ప్రయోగాలు, శాస్త్రీయ అధ్యయనాలు భవిష్యత్ అంతరిక్ష యాత్రలకు మార్గదర్శకంగా నిలుస్తాయి" అని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా ఈ అంతరిక్ష యాత్ర విజయంపై స్పందించారు. భారత్, హంగేరీ, పోలాండ్, అమెరికా దేశాలకు చెందిన వ్యోమగాములతో కూడిన ఈ ప్రయోగం విజయవంతం కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. భారత వ్యోమగామి, గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి (ఐఎస్ఎస్) వెళ్లిన తొలి భారతీయుడిగా చరిత్ర సృష్టించారని ప్రధాని మోదీ అన్నారు. కోట్లాది మంది భారతీయుల కలలు, ఆశలు, ఆకాంక్షలను శుభాంశు తనతో పాటు మోసుకెళ్లారని ఆయన అభివర్ణించారు. అమెరికాలోని ఫ్లోరిడాలో ఉన్న నాసా కెన్నెడీ స్పేస్ సెంటర్ నుంచి బుధవారం మధ్యాహ్నం 12:01 గంటలకు (భారత కాలమానం ప్రకారం) ఫాల్కన్ 9 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. ప్రయోగం జరిగిన నిమిషాలకే, వ్యోమగాములు ప్రయాణిస్తున్న వ్యోమనౌక రాకెట్ నుంచి విజయవంతంగా విడిపోయి, భూకక్ష్యలోకి ప్రవేశించింది. సుమారు 28 గంటల ప్రయాణం అనంతరం, గురువారం సాయంత్రం 4:30 గంటలకు (భారత కాలమానం ప్రకారం) ఈ వ్యోమనౌక అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంతో అనుసంధానం కానుంది.అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో శుభాంశు శుక్లా నేతృత్వంలోని బృందం 14 రోజుల పాటు బస చేస్తుంది. ఈ సమయంలో వారు భారరహిత స్థితిలో పలు కీలక ప్రయోగాలు నిర్వహిస్తారు. అంతేకాకుండా, అంతరిక్షం నుంచే ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో, పాఠశాల విద్యార్థులతో, ఇతర ప్రముఖులతో సంభాషించనున్నారు. ఈ యాత్ర ద్వారా అంతరిక్ష విజ్ఞాన రంగంలో మరిన్ని కొత్త ఆవిష్కరణలు సాధ్యమవుతాయని శాస్త్రవేత్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ఎమర్జెన్సీ చీకటి ఘట్టం, ఏ భారతీయుడూ మర్చిపోడు : మోదీ

పొందుపరిచిన విలువలను పూర్తిగా పక్కనపెట్టారని ప్రధాని మోదీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ సమయంలో ప్రాథమిక హక్కులను కాలరాశారని, పత్రికా స్వేచ్ఛను దారుణంగా అణచివేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ నాయకులు, సామాజిక కార్యకర్తలు, విద్యార్థులు, చివరికి సామాన్య పౌరులను కూడా అన్యాయంగా జైళ్లలో నిర్బంధించారని ఆరోపించారు. ఆ సమయంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్నే అరెస్టు చేసినట్లుగా అనిపించిందని మోదీ వ్యాఖ్యానించారు. ఎమర్జెన్సీ నాటి భయానక పరిస్థితులను ఏ భారతీయుడూ అంత తేలికగా మరచిపోలేరని ప్రధాని పునరుద్ఘాటించారు. ఆ దుర్మార్గమైన పాలనకు వ్యతిరేకంగా పోరాడిన ప్రతి ఒక్కరికీ తాను సెల్యూట్ చేస్తున్నానని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడేందుకు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు మొక్కవోని దీక్షతో పోరాటం చేశారని గుర్తుచేశారు. వారి అలుపెరగని పోరాటం వల్లే చివరికి ఎమర్జెన్సీని ఎత్తివేయాల్సి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగంలోని మౌలిక సూత్రాలను మరింత బలోపేతం చేస్తామని, వికసిత భారత్ లక్ష్యాన్ని సాధించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని మోదీ తెలిపారు. పేదలు, అణగారిన వర్గాల ప్రజల కలలను సాకారం చేయడమే తమ ధ్యేయమని అన్నారు. ఈ సందర్భంగా, ఎమర్జెన్సీకి 50 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో 'ది ఎమర్జెన్సీ డైరీస్' పేరుతో తాను ఒక పుస్తకాన్ని తీసుకురాబోతున్నట్లు ప్రధాని మోదీ వెల్లడించారు. ఆర్ఎస్ఎస్ ప్రచారక్‌గా తన ప్రస్థానం, ఎమర్జెన్సీ రోజుల్లో నెలకొన్న క్లిష్ట పరిస్థితులు, తన అనుభవాలను ఆ పుస్తకంలో వివరంగా పొందుపరచనున్నట్లు ఆయన తెలిపారు. ఈ పుస్తకం ద్వారా నాటి చీకటి రోజులకు సంబంధించిన అనేక తెలియని విషయాలు వెలుగులోకి వస్తాయని భావిస్తున్నారు.

# ఒకప్పుడు దావోస్ వెళతామంటే... వద్దని సలహా ఇచ్చేవారు : చంద్రబాబు

అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతున్నాయని కొనియాడారు. ముఖ్యంగా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) విషయంలో చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వం చూపుతున్న చొరవను వారు ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించుకున్న "స్వర్ణాంధ్ర విజన్ 2047" లక్ష్యాలను సాకారం చేసేందుకు తమవంతు సంపూర్ణ మద్దతు ఉంటుందని ఫిక్కీ జాతీయ కార్యవర్గం ప్రభుత్వానికి హామీ ఇచ్చింది. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, గతంలో నాటి ప్రధాని పీవీ నరసింహారావు ప్రపంచీకరణకు

(గ్లోబలైజేషన్) పచ్చజెండా ఊపడం వల్లే దేశ ఆర్థిక వ్యవస్థ గాడిన పడిందని తెలిపారు. పీవీ నరసింహారావు ఆ నిర్ణయం కొన్ని తప్పనిసరి పరిస్థితుల్లో తీసుకున్నారని కొందరు చెబుతున్నప్పటికీ, ఆ చర్య దేశానికి ఎంతో మేలు చేసిందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. ప్రస్తుతం సాంకేతిక పరిజ్ఞానం శరవేగంగా అభివృద్ధి చెందుతోందని, మనం ఇప్పుడు క్వాంటమ్ కంప్యూటర్ వంటి ఆధునిక సాంకేతికతల గురించి మాట్లాడుకుంటున్నామని ఆయన అన్నారు. వందేళ్లకు పైగా చరిత్ర కలిగిన ఫిక్కీ వంటి సంస్థలు దేశ పారిశ్రామిక ప్రగతిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గతంలో తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పారిశ్రామికవేత్తలతో మాట్లాడి రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించేందుకు అనేకసార్లు దావోస్ వంటి ప్రపంచ ఆర్థిక సదస్సులకు హాజరయ్యానని చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. "ఒకప్పుడు వ్యాపారవేత్తలతో రాజకీయ నాయకులు పెద్దగా మాట్లాడేవారు కాదు. దావోస్ వెళ్తామంటే, ప్రజల్లో తప్పుడు సంకేతాలు వెళ్తాయని వద్దని సలహా ఇచ్చేవారు. అయినా నేను వెళ్ళాను, పారిశ్రామికవేత్తలతో చర్చించి రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడానికి ప్రయత్నించాను" అని ఆయన తన అనుభవాలను పంచుకున్నారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి పారిశ్రామిక ప్రగతి కీలకమని, ఆ దిశగా ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటుందని ఆయన స్పష్టం చేశారు.

# హైదరాబాద్ బ్రౌన్ ఫీల్డ్ సిటీ.. అమరావతి గ్రీన్ ఫీల్డ్ సిటీ : చంద్రబాబు

పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా తాను టెక్నాలజీని ప్రోత్సహిస్తున్నానని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సీఎంగా ఉన్న నాడే హైటెక్ సిటీకి మైక్రోసాఫ్ట్ సహా అనేక అంతర్జాతీయ సంస్థలు వచ్చాయని గుర్తు చేశారు. ఇప్పుడు అన్ని దేశాల్లో యువత సమస్య ఉందని పేర్కొన్నారు. ఊహించని విధంగా టెక్నాలజీలో మార్పులు వచ్చాయని తెలిపాడు. ఇప్పుడు క్వాంటమ్ వ్యాలీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ట్రెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో అద్భుతాలు సృష్టిస్తున్నారని కొనియాడారు. కాంపిటీటివ్ ఎకానమీతో మనం ముందుకు వెళ్తున్నామని.. ప్రధాన నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో దేశ ఆర్థిక వ్యవస్థ దూసుకెళ్తోందని అన్నారు. రాబోయే రోజుల్లో ఎవరూ ఊహించని విధంగా అద్భుత నగరంగా అమరావతి మారబోతోందని.. టెక్నాలజీని విరివిగా ఉపయోగిస్తున్నాయని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వ సేవలన్నీ వాట్సాప్ ద్వారాలో అందిస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# ఇకపై ప్రతిరోజూ ప్రజలు, కార్యకర్తలతో మాట్లాడి ఫీడ్ బ్యాక్ తీసుకుంటాం: మంత్రి లోకేశ్

చంద్రబాబు, తాను ప్రతి జిల్లాకు వెళ్లినప్పుడల్లా కార్యకర్తలను కలుస్తున్నామని గుర్తుచేశారు.

**జులై 2 నుంచి గడపగడపకు వెళ్లండి**

జులై 2వ తేదీ నుంచి ప్రతిఒక్కరూ గడపగడపకు వెళ్లి, గత ఏడాది కాలంలో ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజలకు వివరించాలని లోకేశ్ దిశానిర్దేశం చేశారు. "బాబు సూపర్%–%6 కార్యక్రమాలన్నింటినీ ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం. తల్లికి వందనం పథకం కింద ఒకే జీఓతో రూ.8,745 కోట్లను లబ్ధిదారుల ఖాతాల్లో జమచేశాం. ఆర్థిక ఇబ్బందులు ఎదురైనప్పటికీ నిర్దేశిత సమయానికే తల్లికి వందనం పథకాన్ని విజయవంతంగా అమలుచేశాం" అని తెలిపారు. మెగా డీఎస్సీ ద్వారా 16,347 టీచర్ పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టామని, పెద్దఎత్తున పరిశ్రమలను ఆకర్షించడం ద్వారా ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనకు శాయశక్తులా కృషిచేస్తున్నామని వివరించారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేనివిధంగా వృద్ధులకు రూ.4,000 పెన్షన్ అందిస్తున్నామన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని అమలు చేయబోతున్నామని లోకేశ్ ప్రకటించారు.

**అహంకారం వీడండి, ఓర్పుతో ప్రజల్లోకి వెళ్లండి**

ప్రజలు అహంకారాన్ని, ఇగోలను ఏమాత్రం హర్షించరని లోకేశ్ పార్టీ శ్రేణులకు హితవు పలికారు. "గత పాలకులు అహంకారంతో వ్యవహరించడం వల్లే వారి సంఖ్య 151 నుంచి 11కి పడిపోయింది. ఏ నాయకుడైనా తప్పుగా ప్రవర్తిస్తే ఆ ప్రభావం పార్టీపై పడుతుంది. ప్రజల్లోకి వెళ్లి ఓర్పు, సహనంతో వారు చెప్పే సమస్యలను వింటూ వాటి పరిష్కారానికి కృషిచేయండి" అని సూచించారు. గత ప్రభుత్వం కక్షసాధింపు చర్యగా నిలిపివేసిన ఉపాధి హామీ, నీరు%–%చెట్టు పథకాల బిల్లులను 90 శాతం వరకు క్లియర్ చేశామని, మిగిలిన బిల్లులను కూడా జులైలోగా అందజేసేలా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. కార్యకర్తలపై గత ప్రభుత్వం బనాయించిన అక్రమ కేసులు, పెండింగ్‌లో ఉన్న బిల్లుల వంటి సమస్యలుంటే మంగళగిరిలోని కేంద్ర కార్యాలయానికి వచ్చి పరిష్కరించుకోవచ్చని భరోసా ఇచ్చారు.

**రాష్ట్ర ప్రయోజనాల కోసమే కూటమి**

గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచి దివాలా తీయించిందని లోకేశ్ విమర్శించారు. ప్రస్తుత క్లిష్ట పరిస్థితుల్లో ప్రధాని నరేంద్ర మోదీ అన్ని విధాలా సహకరిస్తూ రాష్ట్రానికి ఆక్సిజన్ అందిస్తున్నారని అన్నారు. అమరావతి, విశాఖ ఉక్కు, విశాఖ రైల్వే జోన్ వంటి అన్ని కీలక అంశాలపై ప్రధాని సానుకూలంగా ఉన్నారని తెలిపారు. "రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణ కోసమే టీడీపీ, జనసేన, బీజేపీల కూటమి ఏర్పడింది. ఈ కూటమిలో మనది పెద్దన్న పాత్ర. ఏవైనా సమస్యలుంటే కూర్చుని మాట్లాడుకుని పరిష్కరించుకుంటూ సమన్వయంతో ముందుకు సాగాలి" అని దిశానిర్దేశం చేశారు టీడీపీ చొరవ వల్లే వక్ఫ్ బిల్లులో నాలుగు కీలక సవరణలు చేశారని, ఇది పార్టీకి ఉన్న కమిట్‌మెంట్‌కు నిదర్శనమని పేర్కొన్నారు. పార్టీలో ఏ ఒక్క నాయకుడు కూడా గతంలో తాము పడిన ఇబ్బందులు, ఎదుర్కొన్న అవమానాలను మరువకూడదని హితవు పలికారు. చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసిన సమయంలో తాను ఆయనను కలిసేందుకు తీవ్రస్థాయిలో పోరాడాల్సి వచ్చిందని లోకేశ్ గుర్తుచేసుకున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రులు కొల్లు రవీంద్ర, వాసంశెట్టి సుభాశ్, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బంగాళాఖాతంలో అల్పపీడనం..

తెలిపింది. ఈ అల్పపీడన ప్రభావంతో ఉత్తర కోస్తా జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్టు హెచ్చరించారు. ముఖ్యంగా విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. అలాగే దక్షిణ కోస్తా జిల్లాల్లో (తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, గుంటూరు, నెల్లూరు) కొన్ని ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. వాతావరణ శాఖ తాజా అంచనాల ప్రకారం, వచ్చే రెండు మూడు రోజులు మోస్తరు వర్షాలు కొనసాగే అవకాశముందని, కొన్ని ప్రాంతాల్లో ఒక్కసారిగా వర్షపాతం తీవ్రంగా ఉండవచ్చని చెబుతున్నారు. ప్రజలు వాతావరణ మార్పుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అధికార సూచనలను పాటించాలని అధికారులు తెలిపారు.



# విద్య ద్వారానే సమాజంలో అన్ని సమస్యలకు పరిష్కారం!

**నైతిక విలువలతో జీవితంలో ఉన్నతస్థానాలకు ఎదగండి**
**ఉన్నత లక్ష్యాలతో దేశ సమగ్రాభివృద్ధిలో భాగస్వాములు కండి**
**కృష్ణా విశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో మంత్రి నారా లోకేష్**

మచిలీపట్నం, జూన్ 25 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



సమాజంలో అన్ని సమస్యలకు విద్య పరిష్కారం చూపుతుంది, ప్రపంచాన్ని మార్చగల సామర్థ్యం, సత్తా మీకు ఉన్నాయి, ఇక్కడి నుండే విద్యార్థులు కొత్త జీవితాన్ని ప్రారంభించాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. కృష్ణా విశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... కేవలం గ్రాడ్యుయేషన్ తో నేర్చుకోవడం ఆగిపోకూడదు, అది జీవితాంతం కొనసాగాలి. మీరు ఉపగ్రహాలను నిర్మించాలని, సాఫ్ట్వేర్‌ను అభివృద్ధి చేయాలని, హరిత భవనాలను రూపొందించాలని, స్టార్టప్‌ను ప్రారంభించాలని, గ్రామీణ భారతదేశాన్ని శక్తివంతం చేయాలని కలలు కని ఉండొచ్చు. ఈ డిజిటల్ యుగంలో జ్ఞానానికి మించిన సంపద లేదు. మీరు మీ కెరీర్‌లలో ఎదుగుతున్నప్పుడు విలువలను ఎప్పుడూ కోల్పోకండి. వాతావరణ మార్పు, ఆరోగ్య సంరక్షణ, సాంకేతి నిపుణులుగా మాత్రమే కాకుండా దేశాభివృద్ధిలో పట్టుగొమ్మలుగా నిలవాలని నేను కోరుతున్నాను. ఆంధ్రప్రదేశ్ గవర్నర్, విశ్వవిద్యాలయ ఛాన్సలర్ ఎస్. అబ్దుల్ నజీర్ గారి గొప్పతనాన్ని ఈ సందర్భంగా మీకు తెలియజేయాలని భావిస్తున్నాను. న్యాయం, రాజ్యాంగ విలువలు, సమానత్వం, విద్య పట్ల ఆయనకున్న లోతైన నిబద్ధత మన రాష్ట్రాన్ని ఉన్నత శిఖరాలవైపు నడిపిస్తోంది. క్రమశిక్షణ, సంకల్పం ఈ ఆడిటోరియంలోని ప్రతి యువకుడికి ఒక రోల్ మోడల్‌గా నిలుస్తుంది. ఇండియా ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ లీగల్ స్థాపన వెనుక ఆయన మార్గనిర్దేశక శక్తిగా ఉన్నారు. ధైర్యం, వ్యక్తిత్వంతో అత్యున్నత స్థాయికి ఎదగగలరని చెప్పడానికి ఆయన జీవితం ఉదాహరణ.

**వైఫల్యాలకు భయ పడొద్దు**

యువ గ్రాడ్యుయేట్లు పెద్ద కలలు కనాలని, కష్టపడి పనిచేయాలని, వైఫల్యానికి ఎప్పుడూ భయపడవద్దని కోరుతన్నాను. విజయం ఒక గమ్యస్థానం కాదు, అది స్థిరమైన వృద్ధి, లక్ష్యంతో కూడిన ప్రయాణం. కేవలం కెరీర్‌ను మాత్రమే కాకుండా – ఇతరులకు స్ఫూర్తినిచ్చే జీవితాన్ని నిర్మించుకోండి. మీ మూలాల గురించి గర్వపడండి. లక్ష్యంతో ముందుకు సాగండి. మీ భవిష్యత్తును మాత్రమే కాకుండా దేశభవిష్యత్తును రూపొందించే మార్గదర్శకులు నిలవండి. సమాజానికి మార్గం చూపే దివిటీలా మారి సరికొత్త ప్రయాణాన్ని ప్రారంభించండి.

**పట్టభద్రుల జీవితాల్లో కొత్త అధ్యాయం**

ఈ రోజు పట్టభద్రుల జీవితాల్లో కొత్త అధ్యాయం ప్రారంభం కాబోతోంది. ఇప్పుడు డిగ్రీలు అందుకుంటున్న గ్రాడ్యుయేట్లందరికీ హృదయపూర్వక అభినందనలు. ఇది మీకు మాత్రమే కాదు, మీ తల్లిదండ్రులు, అధ్యాపకులు, ఈ ప్రయాణంలో మీకు మద్దతు ఇచ్చిన ప్రతి ఒక్కరికీ ఈ వేడుక తీపిగుర్తు. మీ కృషి, పట్టుదల, నిబద్ధతకు ఇదొక కొలమానం లాంటిది. ఇది మీ జీవితంలో కొత్త అధ్యాయానికి నాంది, ఇక రాబోయేది బాధ్యత, అవకాశాలతో నిండిన అధ్యాయం. మీ తల్లిదండ్రులు, కుటుంబం, రాష్ట్రం, దేశానికి మీ కృతజ్ఞతను చూపించాల్సిన ఉంది. మీ డిగ్రీ కేవలం ఒక సర్టిఫికేట్ మాత్రమే కాదు – అది ఒక బాధ్యత. మీ జ్ఞానాన్ని సమాజ హితం కోసం ఉపయోగించడం, అన్యాయాన్ని ప్రశ్నించడం, నవీన ఆవిష్కరణలు చేయడం, విలువలకు కట్టుబడి ధైర్యంతో ముందుకు సాగడం మీ బాధ్యత. మీరంతా సమాజానికి దిక్సూచిగా నిలచే అధ్యాపకులుగా, పరిశోధకులుగా, పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి. డాక్టర్ ఎ.పి.జె. అబ్దుల్ కలాం స్ఫూర్తితో మీ కలలను సాకారం చేసుకుంటూ భారతదేశ సమగ్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలని, ఈ దేశాన్ని ముందుకు నడిపించే మార్గనిర్దేశకులుగా తయారు కావాలని కోరుకుంటున్నాను.

**అధునాతన సాంకేతికలపై దృష్టిపెట్టండి**

ఈరోజు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, క్వాంటమ్ కంప్యూటింగ్ తో సమాజంలోని అన్నిరంగాల్లో వేగవంతమైన మార్పులు చోటుచేసుకుంటున్నాయి. వాతావరణ మార్పులను పసిగట్టడం, ఆరోగ్య సంరక్షణతోపాటు బయోటెక్నాలజీలో సరికొత్త ఆవిష్కరణల ద్వారా మానవ ఆయుర్దాయం పెంచే పరిశోధనలు జరుగుతున్నాయి. సాంప్రదాయ విలువలను గౌరవిస్తూ సృజనాత్మకతతో నైతిక నాయకత్వాన్ని పెంపొందించుకోవాలి. మీరు జీవిత లక్ష్యాన్ని ఎంచుకునేటప్పుడు కీ ప్లేయర్‌గా ఉండటం నేర్చుకోండి. మీరు ఎప్పుడూ యంత్రంలో ఒకభాగంలా కాకుండా వ్యవస్థలో ఒక ముఖ్యమైన లివర్‌గా ఉండాలి. ప్రపంచానికి కార్మికులు మాత్రమే కాదు, సృష్టికర్తలు కూడా అవసరం. ఉత్తమ ఆవిష్కరణలు మీ అభిరుచుల నుంచే పుడతాయి. జీవితంలో స్థిరపడేందుకు మీ అభిరుచికి తగ్గట్లుగా ఏ మార్గాన్నయినా ఎంచుకోండి, లక్ష్యాన్ని చేరుకునేందుకు బాధ్యతతో ధైర్యంగా ముందుకు సాగండి.

**స్ఫూర్తిప్రదాతల పుట్టినిల్లు మచిలీపట్నం**

దేశంలోనే ప్రసిద్ధి గాంచిన ట్రేడింగ్ పోర్టు టౌన్ మచిలీపట్నం. వాణిజ్యం, సంస్కృతి, కళలు, విద్యారంగంలో మార్గదర్శకులను, స్వాతంత్ర్య సమరయోధులను అందించిన నేల మచిలీపట్నం. ఇక్కడ ఉన్న అపారమైన అవకాశాలను అందిపుచ్చుకునేందుకు యూరోపియన్లతో సహా ప్రపంచంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వ్యాపారులు ఇక్కడకు వచ్చారు. ఆంధ్రప్రదేశ్ లో స్థాపించబడిన తొలి మునిసిపాలిటీల్లో మచిలీపట్నం(1866) ఒకటి. ఇక్కడ నెలకొన్న నేషనల్ కాలేజ్ 1906 నాటి వందేమాతరం ఉద్యమానికి పుట్టినిల్లు. మచిలీపట్నం ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయమైంది. జాతీయజెండా రూపశిల్పి పింగళి వెంకయ్య, స్వాతంత్ర్య సమరయోధుడు, ఆంధ్రా బ్యాంకు వ్యవస్థాపకుడు భోగరాజు పట్టాభి సీతారామయ్య, కృష్ణాపత్రిక సంపాదకులు ముట్నూరి కృష్ణారావు, అన్న నందమూరి తారకరామారావు ఈ జిల్లాకు చెందినవారే. కూచిపూడి నృత్య రూపం, కలంకారీ కళకుఈ ప్రాంతం ప్రసిద్ధి చెందింది. దీనికి %+×% ట్యాగ్ కూడా వచ్చింది. బందర్ లడ్డూ కూడా ఎంతో ప్రసిద్ధి చెందింది. 1964 నాటి దివిసీమ ఉప్పెన పట్టణ జనాభాలో 50% మందిని (సుమారు 30,000 మందిని) పొట్టన పెట్టుకుంది. ఆ తర్వాత పలుమార్లు తీవ్ర తుఫానులు కూడా వచ్చాయి..

**ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్ మెరుగుపర్చాలి**

కృష్ణా విశ్వవిద్యాలయం 2008 లో స్థాపించబడింది. ప్రస్తుతం ఈ విశ్వవిద్యాలయంలో 2000 మంది విద్య నభ్యసిస్తుండగా, 134 అనుబంధ కళాశాలలలో సుమారు 30,000 మంది విద్యార్థులకు సేవలు అందిస్తోంది. 2024-25లో కృష్ణా వర్సిటీ క్యాంపస్ లో విద్యనభ్యసించిన విద్యార్థులు 100% ప్లేస్‌మెంట్ సాధించిన విషయం తెలుసుకుని ఎంతో ఆనందించాను. అయితే అనుబంధ కళాశాలలు గత విద్యా సంవత్సరంలో 50-60% ప్లేస్‌మెంట్ మాత్రమే సాధించాయి. 2017లో విశ్వవిద్యాలయం NIRF 151-200 బ్యాండ్‌లో స్థానం సంపాదించినప్పటికీ, ఇటీవలి సంవత్సరాలలో ర్యాంకింగ్ లో వెనుకబడింది.

















# శుభాంశును సాగనంపి తిరిగొచ్చిన రాకెట్

**రాకెట్ నుంచి విడిపోయి ఐఎస్ఎస్ దిశగా డ్రాగన్ క్యాప్సూల్ ప్రయాణం**
**8 నిమిషాల్లోనే క్షేమంగా తిరిగి భూమిని చేరుకున్న ఫాల్కన్ 9**
**ప్రపంచంలోనే తొలి ఆర్బిటల్-క్లాస్ పునర్వినియోగ రాకెట్ 'ఫాల్కన్'**

భారత గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లాను అంతరిక్షంలోకి సాగనంపి ఫాల్కన్ 9 రాకెట్ భూమికి తిరిగి చేరుకుంది. ప్రయోగం మొదలైన 8 నిమిషాల్లోనే డ్రాగన్ క్యాప్సూల్ ను అంతరిక్షంలో వదిలి తిరిగి వచ్చింది. శుక్లాతో పాటు నలుగురు వ్యోమగాములు ఉన్న డ్రాగన్ క్రూ క్యాప్సూల్ నిర్ణీత సమయానికి ఫాల్కన్ 9 రాకెట్ నుంచి విడిపోయింది. ఆ తర్వాత అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్) వైపు తన ప్రయాణాన్ని ప్రారంభించింది. ఈ క్యాప్సూల్ దాదాపు 28 గంటల పాటు ప్రయాణించి రేపు సాయంత్రం 4 గంటల ప్రాంతంలో భూమికి 400 కిలోమీటర్ల ఎత్తులో ఉన్న ఐఎస్ఎస్ కు చేరుకుంటుంది. సాయంత్రం 4:30 గంటలకు ఐఎస్ఎస్ తో అనుసంధానమవుతుందని స్పేస్ ఎక్స్ శాస్త్రవేత్తలు తెలిపారు.




**8 నిమిషాల్లోనే తిరిగి రాక..**

భారత కాలమానం ప్రకారం ఈ రోజు మధ్యాహ్నం 12:01 గంటలకు డ్రాగన్ క్రూ క్యాప్సూల్ తో ఫాల్కన్ 9 రాకెట్ నింగిలోకి ఎగిసింది. కెన్నెడీ స్పేస్ సెంటర్ లోని 39ఏ లాంచ్ కాంప్లెక్స్ నుంచి ఈ ప్రయోగం జరిగింది. నింగికెగిరిన ఫాల్కన్ రాకెట్ షెడ్యూల్ ప్రకారం ప్రయాణించింది. డ్రాగన్ క్యాప్సూల్ ను అంతరిక్షంలోకి వదిలి తిరిగి భూమి వైపు ప్రయాణం మొదలుపెట్టింది. ప్రయోగం ప్రారంభించిన తర్వాత 8 నిమిషాలకు రాకెట్ తిరిగి భూమిని చేరుకుంది. స్పేస్‌ఎక్స్ కంపెనీ తయారుచేసిన ఈ ఫాల్కన్ 9 రాకెట్ ప్రపంచంలోనే తొలి ఆర్బిటల్-క్లాస్ పునర్వినియోగ రాకెట్ అని శాస్త్రవేత్తలు తెలిపారు.






# అంతరిక్ష యాత్రకు తెలుగమ్మాయి..

**తాడేపల్లి: పశ్చిమ గోదావరి జిల్లా పలకొల్లు పట్టణానికి చెందిన 23 ఏళ్ల యువతి జ్ఞానవి డంగేటి, భారతీయ మహిళల ప్రతిభను అంతర్జాతీయ స్థాయిలో ప్రతినిధ్యం వహిస్తూ అరుదైన ఘనతను సాధించింది. ఆమెను అమెరికాలోని ప్రైవేట్ అంతరిక్ష పరిశోధనా సంస్థ టైటన్ స్పేస్ ఇండస్ట్రీస్ (%ఱూ×%) నిర్వహించే 2029 అంతరిక్ష యాత్రకు వ్యోమగామిగా అధికారికంగా ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా సంస్థ ఒక ప్రకటనను విడుదల చేసింది.**

**అంతరిక్ష ప్రయాణానికి మూడేళ్ల కఠిన శిక్షణ**

TSI చేపట్టే ఈ అంతరిక్ష మిషన్ 2029లో జరగనుండగా, ఆమె 2026 నుంచి మూడు సంవత్సరాల పాటు శిక్షణ పొందనుంది. ఈ శిక్షణలో స్పేస్‌షిప్ ఆపరేషన్స్, ఫ్లైట్ సిమ్యులేషన్, మెడికల్-సైకాలజికల్ ట్రైనింగ్, లైఫ్ సపోర్ట్, సర్వైవల్ టెక్నిక్స్ వంటి అత్యంత క్లిష్టమైన అంశాలు ఉంటాయి. ఈ మిషన్‌కు %చీఱూూా% మాజీ వ్యోమగామి కల్నల్ విలియమ్ మెక్ ఆర్థర్ జూనియర్ ప్రధాన వ్యోమగామిగా వ్యవహరించనున్నారు. మొత్తం ఐదు గంటల వ్యాసంలో నిర్వహించే ఈ ఆర్బిటల్ ఫ్లైట్, శాస్త్రీయ ప్రయోగాలు, మానవ అంతరిక్ష ప్రయాణ అభివృద్ధికి దోహదపడే విధంగా రూపొందించబడుతోంది.

**విజయం వెనుక ప్రయాణం..**

ప్రస్తుతం కువైట్‌లో నివసిస్తున్న పద్మశ్రీ-శ్రీనివాస్ దంపతుల కుమార్తె అయిన జ్ఞానవికి చిన్ననాటి నుంచే అంతరిక్షంపై గొప్ప ఆసక్తి. గోదావరి జిల్లాలో పాఠశాల విద్య అనంతరం, పంజాబ్‌లోని లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ (LPU)లో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్‌లో బి.టెక్ పూర్తిచేసింది. అనంతరం 2022లో పోలాండ్‌లోని అనలాగ్ ఆస్ట్రోనాట్ శిక్షణా కేంద్రంలో శిక్షణ పొందిన తొలి తెలుగు యువతిగా గుర్తింపు పొందింది. అంతేకాక, , ఇతర అంతర్జాతీయ సంస్థల భాగస్వామ్యంతో నిర్వహించే అంతర్జాతీయ ఖగోళ శోధన సహకారం లోనూ పనిచేసింది.

**పురస్కారాలు ప్రేరణకు మార్గదర్శకం**

జ్ఞానవి తన ప్రతిభతో దేశీయ, అంతర్జాతీయ స్థాయిలో పలు పురస్కారాలను అందుకుంది. వాటిలో NASA Space Apps Challengeలో People's Choice Award, ISRO నిర్వహించిన World Space Week Celebrationsలో Young Achiever Award, NASA International Air & Space Programmeను పూర్తి చేసిన తొలి భారతీయురాలిగా అరుదైన గుర్తింపు ముఖ్యమైనవి. ఆమె విజయగాథ యువతకు ప్రేరణగా నిలుస్తోంది.

# భారత్‌తో చర్చలకు సిద్ధం..

## పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్

**సౌదీ యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్‌తో టెలిఫోన్ సంభాషణ**
**వివిధ అంశాలపై చర్చించడానికి పాక్ సుముఖంగా ఉందన్న షరీఫ్**
**ఉగ్రవాదాన్ని నిర్మూలించే వరకు పాకిస్థాన్‌తో చర్చలు ఉండవన్న భారత్**



ఉగ్రవాద కార్యకలాపాలను పూర్తిగా అరికట్టేంత వరకు పాకిస్థాన్‌తో ఎలాంటి చర్చలు జరిపేది లేదని భారత ప్రభుత్వం స్పష్టం చేస్తున్నప్పటికీ, పాకిస్థాన్ మాత్రం చర్చల అంశాన్ని పదేపదే లేవనెత్తుతోంది. ఇరు దేశాల మధ్య పరిష్కారం కాని వివాదాలపై అర్థవంతమైన చర్చలకు తాము సిద్ధంగా ఉన్నామని పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తాజాగా మరోసారి ప్రకటించారు.సౌదీ అరేబియా యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్ (ఎంబీఎస్)తో ఇటీవల జరిపిన టెలిఫోన్ సంభాషణలో షరీఫ్ ఈ అంశాన్ని ప్రస్తావించినట్లు రేడియో పాకిస్థాన్ తెలిపింది. జమ్మూకశ్మీర్ సమస్య, ఉగ్రవాదం, వాణిజ్య సంబంధాలు, జలాల పంపిణీ వంటి కీలక అంశాలపై చర్చించడానికి పాకిస్థాన్ సుముఖంగా ఉందని ఆయన పేర్కొన్నట్లు తెలిపింది. పశ్చిమాసియాలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులపై సౌదీ యువరాజు ఎంబీఎస్, పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఫోన్‌లో చర్చించినట్లు తెలిసింది. ఈ సందర్భంగా భారత్, పాకిస్థాన్ మధ్య ప్రస్తుతం నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులను షరీఫ్ ప్రస్తావించారని, చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవడానికి తాము సిద్ధంగా ఉన్నామని చెప్పినట్లు సమాచారం.

గతంలో పహల్గామ్ ప్రాంతంలో ఉగ్రదాడి జరిగిన అనంతరం, భారత సైన్యం పాకిస్థాన్‌పై సైనిక చర్య చేపట్టింది. ఈ పరిణామాల నేపథ్యంలో, అంతర్జాతీయ సమాజం నుంచి మద్దతు కూడగట్టేందుకు పాకిస్థాన్ ప్రయత్నించింది. ఇందులో భాగంగా సౌదీ అరేబియా, ఇరాన్, అజర్‌బైజాన్ వంటి దేశాలను సంప్రదించింది. పాకిస్థాన్‌తో చర్చల అంశంపై స్పందించిన భారత్, సరిహద్దు ఆవలి నుంచి ఉగ్రవాద కార్యకలాపాలు పూర్తిగా ఆగిపోయే వరకు ఎలాంటి చర్చలు ఉండవని తేల్చి చెప్పింది. ఉగ్రవాదం, చర్చలు ఏకకాలంలో కొనసాగడం అసాధ్యమని, నీరు, రక్తం కలిసి ప్రవహించలేవనే వాస్తవాన్ని గుర్తుంచుకోవాలని భారత్ గట్టిగా హెచ్చరించింది.






తెలుగురాష్ట్రం దినపత్రిక
https://epaper.teluguraastram.com
గురువారం 26 జూన్ 2025

# ప్రపంచ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో అంబేద్కర్ కోనసీమ జిల్లా

**- రికార్డు సాధించిన భారీ యోగా వృక్షాసనం**

**అమలాపురం, జూన్ 25, (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

రాష్ట్ర ప్రభుత్వం 11వ అంతర్జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా ఈనెల 3వ తేదీన అంతర్వేది సముద్ర తీరంలో 3వేల మందితో నిర్వహించిన వృక్షాసన భారీ మానవహార యోగాసనంతో అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రపంచ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం దక్కించుకుందని అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం అమలాపురం కలెక్టరేట్ లో విజయోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు యోగేంద్ర నోడల్ అధికారిగా నియమింపబడిన జిల్లా జాయింట్ కలెక్టర్ టి. నిషాంతి సారథ్యంలో జిల్లా స్థాయి అధికారులు బృందం అంతర్వేదిలో 3వేల మందితో, వాడపల్లిలో 5 వేలమందితో, ద్రాక్షారామంలో 2 వేల మందితో





నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమాలు విజయవంతం అయ్యాయన్నారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. జిల్లా జాయింట్ కలెక్టర్ నిషాంతి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో జిల్లాకు ప్రపంచ బుక్ ఆఫ్ రికార్డ్ అవార్డు రావడం అభినందనీయమన్నారు. జిల్లావ్యాప్తంగా యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా 22 మండలాలు, 4 మున్సిపాలిటీల పరిధిలో జిల్లాలో సగ భాగం అయిన 8 లక్షల మంది 4,650 వేదికల్లో యోగాసనాలు వేసారన్నారు. ఈ విజయం ఏ ఒక్కరిదో కాదని, ఈ అవార్డు సాధించడం వెనుక ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఉందని స్పష్టం చేశారు. ఈ సందర్భం గా పలువురు జిల్లాస్థాయి అధికారులను ప్రశంసా పత్రాలు అందించి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు, డిఆర్ఓ రాజకుమారి, ఆర్డీవోలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళాకు విశేష స్పందన

## 192 మంది ఎంపిక





**కొత్తపేట, జూన్ 25, (తెలుగురాష్ట్రం ప్రతినిధి) :**

కొత్తపేట కాపు కళ్యాణ మండపంలో బుధవారం కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పిలుపు మేరకు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మెఉమెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 11 కంపెనీల ప్రతినిధులు ఈ జాబ్ మేళాలో ఇంటర్వ్యూలు నిర్వహించగా విశేష స్పందన లభించింది. కొత్తపేట నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి 513 మంది నిరుద్యోగ యువతి, యువకులు పాల్గొనగా వీరిలో 192 మంది వివిధ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కంఠంశెట్టి శ్రీనివాసరావు, ముత్యాల బాబ్జి, గనిశెట్టి వీరేష్, బండారు సందీప్, బూసి జయలక్ష్మి, బూసి భాస్కరావు, బీర ఇస్సాక్, యల్లమిల్లి జగన్మోహన్, ధరాణాల రామకృష్ణ, కాసా విజయసాగర్, కడలి భీమేశ్వరావు, విళ్ళ మారుతి, డి.హరిశేషు, ఎంప్లాయిమెంట్ అధికారి వి.వసంతలక్ష్మీ, వికాస జిల్లా మేనేజర్ జి. హరమేష్, ప్లేస్మెంట్ ఆఫీసర్ కె.రాజేంద్ర ప్రసాద్, ఏపీ ఎస్.ఎస్.డి.సి సిబ్బంది, సీడ్ ఏపీ సిబ్బంది, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల వినియోగం పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- రావులపాలెం టౌన్ సిఐ శేఖర్ బాబు**

**- మాదక ద్రవ్యాల వల్ల అనర్థాలపై అవగాహన సదస్సు**



**రావులపాలెం, జూన్ 25, ఈవేళ న్యూస్ :**

మాదక ద్రవ్యాల వినియోగం పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని, ఒకసారి అలవాటు పడితే జీవితం నాశనం అవుతుందని రావులపాలెం టౌన్ సిఐ ఎం. శేఖర్ బాబు హెచ్చరించారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం రావులపాలెం టి.ఎస్.ఎన్.బి ఫంక్షన్ హాల్లో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టౌన్ సిఐ శేఖర్‌బాబు, కొత్తపేట ఎక్సైజ్ సిఐ కాత్యాయని ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. సిఐ శేఖర్‌బాబు మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు యువత భవిష్యత్తును ఛిద్రం చేస్తున్నాయని అభం శుభం తెలియని విద్యార్థులు చిన్న వయస్సులోనే డ్రగ్స్ కు బానిసలవుతున్నారన్నారు. ఈ ప్రమాదకర వ్యసనాలపై యువత అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సమాజంలో మాదక ద్రవ్యాలను నిర్మూలించేందుకు నేటి నుంచే పోరాటం మొదలు పెట్టాలని ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించి, డ్రగ్స్ వినియోగాన్ని నిరోధించడంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా సరిహద్దు ప్రాంతంలో కొందరు గంజాయి సాగు చేసి మారుమూల ప్రాంతాలకు సైతం అక్రమ రవాణా చేయడంతో తక్కువ ధరకే లభించే ఈ గంజాయికి ఎక్కువ మంది ఆకర్షితులవుతున్నారన్నారు. దీనిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. గంజాయి సాగు, రవాణా, వినియోగం, కలిగి ఉండడం అన్ని చట్టరీత్యా నేరం అని వీటిలో భాగస్వాములు కావద్దని హెచ్చరించారు.ఎక్సైజ్ సిఐ కాత్యాయని మాట్లాడుతూ ఇంటర్నెట్ ద్వారా కూడా యువత మాదక ద్రవ్యాలకు ఆకర్షితులు అవుతున్నారన్నారు. చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా పిల్లలకు చిన్నప్పటి నుంచి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మాదకద్రవ్యాలపై అవగాహన పెంచాలని సూచించారు. మాదక ద్రవ్యాల వినియోగం, రవాణాకు సంబంధించిన ఎలాంటి సమాచారం తెలిసినా అధికారులకు తెలియజేయాలని సూచించారు. మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసారు. అనంతరం మాదక ద్రవ్యాలకువ్యతిరేకంగా ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాము, ప్రిన్సిపాల్, ఎన్.ఎస్.ఎస్ అధికారి అరుణ్ కుమార్, ఉపాధ్యాయులు, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# మందపల్లి దేవస్థానంలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు

**- నూతన కార్యనిర్వహణాధికారిగా భాధ్యతలు చేపట్టిన సురేష్ బాబు**







**కొత్తపేట, జూన్ 25, (తెలుగురాష్ట్రం ప్రతినిధి) :**

అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం మందపల్లిలో వేంచేసియున్న శ్రీ మందేశ్వర (శనీశ్వర) స్వామి వారి ఆలయంలో భక్తులకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానని దేవస్థానం నూతన సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి డి.సురేష్ బాబు తెలిపారు. బుధవారం దేవస్థానం కార్యాలయంలో ఆయన నూతన కార్యనిర్వహణాధికారిగా భాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ భక్తులకు మెరుగైన సౌకర్యాలు, దేవస్థానం అభివృద్ధి పనులపై ప్రత్యేక శ్రద్ధ పెడతానని చెప్పారు. కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సూచనలు, సహకారంతో దేవస్థానం ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు చేపడతామన్నారు. ప్రస్తుతం భక్తులు తమ వస్తువులు భద్రపరుచుకునేందుకు ఒక హాలు నిర్మిస్తున్నామని తెలిపారు. పుష్కరాల నిధులతో భక్తులు అభిషేకాలు నిర్వహించుకునేందుకు కాంప్లెక్స్ నిర్మించాలని ప్రణాళిక సిద్ధం చేసామన్నారు.స్వచ్ఛమైన నువ్వుల నూనె వాడాలి :శనితో ప్రతిష్టించబడిన శివలింగం కావడంతో భారతదేశంలోనే ఈ ఆలయానికి ఎంతో ప్రత్యేకత, విశిష్టత ఉందని, ఈ ఆలయంలో శనిదోష నివారణకు చేసే తైలాభిషేకాలకు భక్తులు స్వచ్ఛమైన నువ్వుల నూనె మాత్రమే వాడాలని ఆయన సూచించారు.

# దేశంలో ఎక్కడా రాని విధంగా 94% సీట్లు గెలిపించిన ఘనత ప్రజలదే.- మంత్రి నారా లోకేష్





**మచిలీపట్నం జూన్ 25, ఈ వేళ న్యూస్**

సుపరిపాలనలో తొలి అడుగు వేశామని ఇచ్చిన హామీలన్నీ పద్ధతి ప్రకారం నిలబెట్టుకుంటూ అందరి మనసులను గెలవాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి ఐటి ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్ రియల్ టైం గవర్నెన్స్ శాఖ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారుకృష్ణా విశ్వవిద్యాలయంలో జరిగే స్నాతకోత్సవంలో పాల్గొనేందుకు బుధవారం మచిలీపట్నం నగరానికి విచ్చేసిన రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కు నగరంలోని మూడు స్తంభాల సెంటర్ వద్ద ఘన స్వాగతం లభించింది. రాష్ట్ర కార్మికులు, కర్మాగారాలు బాయిలర్లు బీమా వైద్య సేవల శాఖ మంత్రి జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు వాసంశెట్టి సుభాష్, రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి, పెనమలూరు, పెడన గుడివాడ, పామర్రు శాసనసభ్యులు బోడే ప్రసాద్, కాగిత కృష్ణ ప్రసాద్, వెనిగండ్ల రాము, వర్ల కుమార రాజా, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, రాష్ట్ర మంత్రివర్యులు లోకేష్ కు మర్యాదపూర్వకంగా పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.తల్లికి వందనం పథకం మహిళా లబ్ధిదారులు బడికి వెళ్లే ప్రతి బిడ్డకు, ఓట్ల కోసం కాదు పిల్లల భవిష్యత్తుకు బాసటగా, ప్రతి బిడ్డ చదవాలి రాష్ట్ర భవిష్యత్తు ప్రగతి బావుట, రేపటి తరాల తలరాతకు తోడుగా తల్లికి వందనం అంటూ ప్రకార్డులను పట్టుకుని పెద్ద ఎత్తున స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మంత్రి లోకేష్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ మీ ఇంటికి వస్తానని, మీతో సావధానంగా మాట్లాడతానాని, గత సంవత్సరం మేము ఎలా అధికారంలోకి వచ్చాము వివరిస్తామన్నారు.ఇప్పుడు కొన్ని కార్యక్రమాలు చేశామని, ఇంకా చేయవలసిన కార్యక్రమాలు చాలా ఉన్నాయన్నారు.ప్రజలందరూ కలిసి మమ్మల్ని బంపర్ మెజారిటీతో గెలిపించారని, దేశంలో ఎక్కడా రాని విధంగా 94% సీట్లు గెలిపించిన ఘనత ప్రజలదేనన్నారు. ఇది పార్టీల విజయం కాదని ప్రజల విజయమని ప్రకటించారు. గత ప్రభుత్వ హయాంలో తనపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులతో సహా 23 కేసులు పెట్టారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అకారణంగా 54 రోజుల పాటు జైలులో ఉంచారన్నారు. ఎంతో నమ్మకంతో మమ్మల్ని గెలిపించారని మీ మనసు గెలుచుకోవడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అహర్నిశలు మీ భవిష్యత్తు బాగుండాలని ఆలోచిస్తున్నామన్నారు. నిరుద్యోగ యువత కోసం మెగా డీఎస్సీ ప్రకటించి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తున్నామన్నారు.సూపర్ సిక్స్ లో భాగంగా తల్లికి వందనం పథకం కింద ఇంట్లో బడికి పోయే బిడ్డలు ఎంతమంది ఉంటే అందరికీ ఆర్థిక సహాయం అందిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నామన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కూడా త్వరలో అమలు చేస్తామన్నారు.దీపం పథకం కింద 2 కోట్ల ఉచిత గ్యాస్ సిలిండర్లను అందజేశామని, మహిళల అభిప్రాయాలను తెలుసుకున్న తర్వాత గ్యాస్ సిలిండర్లు తీసుకున్న తీసుకోకపోయినాప్రభుత్వం ఇచ్చే రాయితీని వారి బ్యాంకు ఖాతాలోనే జమ చేసేందుకు నిర్ణయం తీసుకున్నామన్నారు.ఒక పద్ధతి ప్రకారం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నిలబెట్టుకుంటూ వస్తున్నామన్నారు. ఇప్పుడు తొలి అడుగు మాత్రమే వేసామని ఇంకా చేయవలసిన కార్యక్రమాలు చాలా ఉన్నాయని వాటన్నిటినీ అహర్నిశలు కష్టపడి ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకుంటూ సుపరిపాలన అందిస్తామన్నారు.తల్లికి వందనం పథకం కింద కేవలం మహిళలకు డబ్బులు ఇవ్వడమే కాదని మహిళలను గౌరవించడం తమ ప్రభుత్వ ధ్యేయం అన్నారు.ఇందులో భాగంగానే వచ్చే జూలై 5 వ తేదీన తల్లిదండ్రులు విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థుల భవిష్యత్తు ఎలా ఉండాలి అనే విషయం పైన చర్చించేందుకు సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వం ఎన్ని చట్టాలు తెచ్చినా సమాజంలో మార్పు రానిదే సాధ్యం కాదన్నారు. మహిళలను, ఆడబిడ్డలను గౌరవించడంపై సమాజంలో మార్పు రావాలంటే మొదట మన ఇంటి నుండే మార్పు మొదలు కావాలన్నారు. ఇంట్లో వాడే భాష మారాలన్నారు.మహిళలను గౌరవించడం తాను తీసుకొస్తానని ఈ కార్యక్రమం పాఠశాల స్థాయి నుండి ప్రారంభిస్తామన్నారు.ఈ అంశాన్ని ఎంతో బాధ్యతగా ముందుకు తీసుకెళ్తామన్నారు.తనకు 24 సంవత్సరాల వయసులోనే బ్రహ్మణి తో పెళ్లయిందని తాను, బ్రహ్మణి ఇంట్లో పనులు సమానంగా చేసుకుంటామన్నారు.ఆమె సహకారం లేనిదే తాను ప్రజాసేవ చేయలేనన్నారు. అనంతరం కార్యకర్తల సమావేశం లు ప్రసంగించిన నారా లోకేష్



తెలుగురాష్ట్రం దినపత్రిక

ఉభయ గోదావరి

https://epaper.teluguraastram.com

అమలాపురం
జూన్ 26,
గురువారం 2025



# పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి



**వి.ఆర్. పురం, జూన్ 25(తెలుగు రాష్ట్రం విలేఖరి):** పోలవరం నిర్వాసితుల సమస్యలను పరిష్కారం చేయాలని గత ప్రభుత్వం పాలనలో ఇచ్చిన హామీలను పరిష్కార దిశగా ముందుకు తీసుకెళ్లాలని తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని వైస్సార్సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆవుల మరియదాసు అందజేశారు. ఈ సందర్భంగా మరియా దాసు మాట్లాడుతూ అనేక సమస్యలతో సతమతమవుతున్నారని వారి సమస్యలు పరిష్కారం కోసం తగు చర్యలు తీసుకోవాలని ఆయన ను కోరారు.నిర్వాసితుల ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని గత ప్రభుత్వంలో తెచ్చిన జీవో ప్రకారం ప్రతి కుటుంబానికి ఆర్ అండ్ ఆర్ పది లక్షల రూపాయలు అందజేయాలని, అలాగే గ్రామాలన్నిటిని యూనిటీగా తీసుకొని భూ నష్టపరిహారం ఇవ్వాలని అన్నారు. గత ప్రభుత్వంలో పొలానికి భూమికి లక్ష పదిహేను ఇచ్చిన పొలాలకు మూడు లక్షల ఎనభై వేల రూపాయలు ప్రభుత్వం నుండి ఇప్పించడానికి కృషి చేయాలని ఆయనను కోరారు.

# రాజీయే రాజమార్గం-సీఐ బాల సురేష్ బాబు

**పోలవరం, జూన్ 25( తెలుగు రాష్ట్రం విలేకరి):**



రాజీయే రాజ మార్గమని సీఐ బాల సురేష్ అన్నారు. బుధవారం పోలవరం పోలీస్ స్టేషన్ లో పోలవరం మండల పరిధిలో పిటిషన్ దారులతో జరిపిన లోక్ అదాలత్ అవగాహన కార్యక్రమంలో పిటిషన్ దారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నచిన్న ఫిర్యాదులకు కోర్టుల వెంట తిరిగి సమయాన్ని సొమ్ముల్ని వృధా చేసుకోవడం వ్యర్థమని రాజీమార్గం ద్వారా సమస్యలు పరిష్కరించుకోవడం వలన సమయం డబ్బులు ఆదా అవుతాయని స్నేహభావాలు స్నేహ సత్సంబంధాలు కొనసాగుతాయని ప్రతి ఒక్కరూ రాజీ మార్గాన్ని ఎంచుకొని శాంతియుతంగా సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలవరం ఎస్ఐ పవన్ కుమార్, పోలీస్ స్టేషన్ సిబ్బంది, మండల పరిధి పిటిషన్ దారులు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేట విచ్చేసిన ఫైర్ సర్వీసెస్ ఉద్యోగులు

**జగ్గయ్యపేట, జూన్ 25 (తెలుగురాష్ట్రం విలేకరి):**



జగ్గయ్యపేట అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ముక్త్యాల లోని కోహన్స్ లైఫ్ సైన్సెస్, బూదవాడలోని అల్ట్రా టెక్ సిమెంట్ కర్మాగారాల్లో వివిధ రాష్ట్రాల ఫైర్ సర్వీసెస్ ఉద్యోగులు ఇండస్ట్రియల్ ట్రైనింగ్ లో భాగంగా శిక్షణ కోసం విచ్చేశారు. ఫైర్ ఆఫీసర్ కూచిపూడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జగ్గయ్యపేట ఫైర్ స్టేషన్ లో డ్రిల్ అనంతరం పరిశ్రమలను సందర్శించారు. బీహార్, హిమాచల్ ప్రదేశ్, ఒడిస్సా, న్యూఢిల్లీ రాష్ట్రాలకు చెందిన 30 మంది ఫైర్ సర్వీసెస్ ఉద్యోగులకు శిక్షణ అనంతరం వారి స్వరాష్ట్రాలకు వెళ్తారని తెలిపారు.

# సంప్రదాయ బద్దంగా మావుళ్ళమ్మ ఉయ్యాల సేవ



**భీమవరం జూన్ 25, (తెలుగురాష్ట్రం విలేకరి):** భీమవరం శ్రీమావుళ్ళమ్మ అమ్మవారి ఉయ్యాల సేవను ఆలయ ప్రాంగణంలో బుధవారం సంప్రదాయబద్దంగా నిర్వహించారు. ఆలయ ఈవో బుద్ధ మహాలక్ష్మి నగేష్ పర్యవేక్షణలో ఆలయ ప్రధానార్చకులు మద్దిరాల మల్లిఖార్జునశర్మ అధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. జ్యేష్టమాస జాతర మహోత్సవాలు ముగింపు సందర్భంగా అమ్మవారి గరగలను ఆలయ ప్రాంగణంలో ఉయ్యాల సేవ నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో అమ్మవారి అత్తింటి పుట్టింటి వారు మెంటే, అల్లూరి వంశస్తులు, ఆలయ సభ్యులు పాల్గొన్నారు.

# స్మార్ట్ ఇన్వెస్ట్ మెంట్ తో పీ4 సాధన

## -ముఖ్యమంత్రికి ప్రతిపాదనలు అందించిన ప్రొఫెసర్ సుబ్బరాజు వెంకటరాజు

**భీమవరం జూన్ 25, (తెలుగురాష్ట్రం విలేకరి):**



స్మార్ట్ ఇన్వెస్ట్ మెంట్ తో పీ4 సాధనకు విద్యా కార్యక్రమంపై ప్రముఖ రచయిత, డా ప్రొఫెసర్ కెవి సుబ్బరాజు బుధవార ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రతిపాదనలు అందించారు. అమరావతిలోని ముఖ్యమంత్రి కార్యాలయంలో చంద్రబాబును కలిసి మాట్లాడారు. గ్రోత్ మైండ్‌సెట్, ఎమోషనల్ ఇంటెలిజెన్స్, ఫైనాన్షియల్ లిటరసీ జీవితాన్ని మార్చుకునే మైండ్‌సెట్ ను నేర్పించడం వంటి విశేషాలు పీ4 సాధన లక్ష్యాలని వివరించారు. ఇంజనీరింగ్ విద్యార్థులు ఎన్నో సవాళ్లు ఎదుర్కుంటున్నారని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విప్లవం వల్ల చాలా మంది విద్యార్థులు నిరాశలోనై ఉన్నారని, కొత్త నైపుణ్యాలు నేర్చుకొనటానికి, అప్ స్కిల్లింగ్ చేయడానికి ఆసక్తి చూపడం లేదని, ఐఐటీల్లో కూడా 30 శాతం ఉపాధి లేని పరిస్థితి ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు కు వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు కలిసిన వారిలో భీమవరం వెంకటేశ్వర దేవస్థానం ఛైర్మన్ కంతేటి వెంకటరాజు ఉన్నారు.

# 25 కేజీల మల్లెపూలతో అమ్మవారికి అలంకరణ

**భీమవరం జూన్ 25, (తెలుగురాష్ట్రం విలేకరి):**



అమావాస్య సందర్భంగా భీమవరం మెంటేవారితోటలోని శ్రీబాల త్రిపుర సుందరి అమ్మవారికి 25 కేజీల మల్లెపూలతో పూజ చేసి అలంకరణ చేశారు. ఆలయ అభివృద్ధి కమిటీ పర్యవేక్షణలో ఆలయ అర్చకులు కొమ్ము శ్రీనివాస్ అధ్వర్యంలో పట్టణానికి చెందిన మద్దాల వెంకట సతీష్ దంపతులు, కోత్తూరి వెంకటేశ్వర్రావు, శివరంజని దంపతులచే కుంకుమ పూజలు, అభిషేకాలు, హెూమాలు నిర్వహించారు. మద్దాల సత్యనారాయణ దంపతులచే 25 కేజీల మల్లెపూలతో పూజ చేసి ప్రత్యేక అలంకరణ చేశారు. భీమవరం శ్రీమావుళ్ళమ్మ అమ్మవారి దేవస్థానంలో సాంప్రదాయ బద్దంగా చండి హెూమం నిర్వహించారు. ఆలయ ఈవో బుద్ధా మహాలక్ష్మి నగేష్ పర్యవేక్షణలో ఆలయ ప్రధానార్చకులు మద్దిరాల మల్లిఖార్జున శర్మ, ఘనాపాటి ఆధ్వర్యంలో 62 మంది దంపతులచే చండి హెూమం నిర్వహించారు. ముందుగా అమ్మవారి ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలను నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

# ఏమి చెప్పారు.. ఏమి చేశారు..

## -ఏడాదిలోపే హామీలకు న్యాయం చేసిన కూటమి ప్రభుత్వం.



**కొత్తపేట: జూన్ 25, (తెలుగురాష్ట్రం విలేకరి):** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఒక్క సంవత్సరం కూడా పూర్తి కాలేదు. కానీ ఇప్పటికే చాలా హామీలను అమలు చేసి ప్రజలకు న్యాయం చేసింది.టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జి, కొత్తపేట బీసీ సెల్ అధ్యక్షుడు కాసా విజయసాగర్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైసీపీ అసత్య ప్రచారం చేస్తోందని, ప్రజలు వాటిని నమ్మడం లేదన్నారు.అభివృద్ధి, సంక్షేమం బాటలో ముందుకెళ్తున్న కూటమి ప్రభుత్వంఎన్టీఆర్ భరోసా పెన్షన్ రూ.3000 నుంచి రూ.4000కి పెంపు, ఒకేసారి రూ.1000 పెంపు.తల్లికి వందనం కింద 67 లక్షల మంది పిల్లలకు రూ.13,000 చొప్పున మంజూరు. అన్న క్యాంటీన్లు 200కి పైగా పునఃప్రారంభం. ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు, రైతుల భూములు రక్షణ.ప్రతి రైతుకూ రూ.20,000 అన్నదాత సుఖీభవ కింద నేరుగా ఖాతాలో డబ్బు జమ. ధాన్యం అమ్మిన రైతులకు 48 గంటల్లోనే చెల్లింపు. మత్స్యకారులకు రూ.20,000 భరోసా (వైసీపీ ఇచ్చిన రూ.10,000 కన్నా రెట్టింపు). యువతకు ఉపాధి 16 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులు, పరిశ్రమల ద్వారా ఉద్యోగాలు. ఉచిత గ్యాస్ (సంవత్సరానికి 3 సిలిండర్లు). ఉచిత బస్సు ప్రయాణం ఆగస్టు 15 నుంచి మహిళలకు. వేతనాలు, పెన్షన్లు ఒకటో తారీఖునే చెల్లింపు. గత ప్రభుత్వంలో పెండింగ్‌లో ఉన్న రూ.7233 కోట్లు చెల్లింపు. ఫీజు రీయింబర్స్మెంట్ కింద రూ.1,388 కోట్లు చెల్లింపు.వైసీపీ పెంచిన కరెంట్ చార్జీల భారాన్ని రూ.12,000 కోట్లు భరిస్తున్న కూటమి ప్రభుత్వం. చెత్తపన్ను రద్దు.నకిలీ మద్యం వల్ల ప్రజల ఆరోగ్యం నాశనమయ్యిందని, మద్యం పేరుతో కోట్లాది రూపాయలు లూటీ చేశారని ఆరోపించారు.ఉద్యోగాలు కల్పించకుండా, యువతను మోసగించిన పార్టీ వైసీపీ అని మండిపడ్డారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మాట తప్పలేదు మడమ తిప్పలేదు, హామీలు నెరవేర్చిన ప్రభుత్వం ఇదే. అసత్యాల వల్ల ప్రజలు నమ్మే ప్రసక్తే లేదని టిడిపి అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జి, కొత్తపేట నియోజకవర్గ టిడిపి బీసీ సెల్ అధ్యక్షుడు కాసా విజయసాగర్ స్పష్టం చేశారు.

# వాడపల్లి భక్తులకు ఆర్.టీ.సీ అదనపు బస్సులు



**అమలాపురం, జూన్ 25(తెలుగురాష్ట్రం విలేకరి):** ప్రతీ శనివారం వాడపల్లికి కోనసీమ జిల్లాలోని అమలాపురం, రావులపాలెం చుట్టుప్రక్కల గ్రామాల నుండి, దూర ప్రాంతాల నుండి వెంకటేశ్వర స్వామి వారి దర్శనార్థం వచ్చే భక్తుల సౌకర్యార్థం ఎపిఎస్ ఆర్టీసీ కోనసీమ జిల్లాలోని అన్ని డిపోల నుండి 22 ప్రత్యేక బస్సు సర్వీసులు నడుపుతుందని జిల్లా ప్రజా రవాణా అధికారి ఎస్.టి.పి. రాఘవకుమార్ తెలిపారు. ఇవే కాకుండా రావులపాలెం నుండి వాడపల్లికి మాత్రమే 8 బస్సులతో 104 ట్రిప్పులు ప్రతీ 15 నిమిషాలకు నడుపుతామని తెలిపారు. ఇతర జిల్లాల నుండి వచ్చు బస్సులతో కలిపి సుమారుగా 96 బస్సులు నడుపుతామని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, జిల్లా రవాణా అధికారి డి. శ్రీనివాస రావు సూచన మేరకు ప్రయాణికుల సౌకర్యార్థం రావులపాలెం నుండి వాడపల్లికి ప్రతీ 10 నిమిషాలకు బస్సు ఉండే రీతిన మరిన్ని అదనపు బస్సులు ఏర్పాటు చేయటం జరిగిందని వివరించారు. ప్రయాణికులు ప్రైవేట్ వాహనాల్ని ఆశ్రయించకుండా, ఈ సదవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా రాఘవ కుమార్ కోరారు.

# ఆత్రేయపురం తహసీల్దార్‌కు యోగాంధ్ర ప్రశంస పత్రం.



**ఆత్రేయపురం: జూన్ 25, (తెలుగురాష్ట్రం విలేకరి):** జిల్లాలో జరిగిన యోగాంధ్ర విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ ప్రశంసా పత్రాలు అందించారు.ఈ క్రమంలో బుధవారం ఉదయం అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టరేట్‌లోని గోదావరి భవన్‌లో నిర్వహించిన యోగాంధ్ర విజయోత్సవ సమావేశంలో ఆత్రేయపురం మండలం వాడపల్లి గ్రామంలో జూన్ 16న నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు మండలం తహసీల్దార్ టి.ఆర్. రాజేశ్వరరావును జిల్లా యంత్రాంగం ప్రశంసించింది.జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ టి. నిశాంతి ఐఏఎస్‌ల చేతుల మీదుగా ఆయనకు ప్రశంస పత్రాన్ని అందజేశారు. కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించినందుకు తహసీల్దార్‌తో పాటు ఆయా శాఖల సమన్వయంతో కృషిచేసిన స్థానిక ఉద్యోగులను కూడా అధికారుల అభినందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీ మండలంలోనూ అధికారుల చొరవతో యోగాంధ్ర కార్యాక్రమం విజయవంతం కావడం హర్షణీయం అని పేర్కొన్నారు.

# 9 మ్యాచ్‌ల్లో 7 ఓటములు.. కట్‌చేస్తే..

# 2వ టెస్ట్‌లో కీలక మార్పులు



**ఇంగ్లాండ్‌తో జరిగిన మొదటి టెస్ట్‌లో ఓటమి తర్వాత, భారత జట్టుపై నిరంతరం ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఒకప్పుడు లీడ్స్‌లో విజయానికి పోటీగా భావించిన శు భ్‌మన్ గిల్ సైన్యం ఈ మ్యాచ్‌లో ఓడిపోయింది. శుభ్‌మన్ గిల్ టెస్ట్ కెప్టెన్సీలో మంచి ఆరంభం పొందలేదు. అదే సమయంలో, గౌతమ్ గంభీర్ ప్రధాన కోచ్‌గా గత 9 మ్యాచ్‌లలో 7 మ్యాచ్‌లలో ఓటమిని చవిచూశాడు. ఈ సమయంలో, న్యూజిలాండ్ భారత జట్టును స్వదేశంలో 3 టెస్టుల్లో ఓడించింది. ఆ తర్వాత, ఆస్ట్రేలియాలో 3 ఓటములు వచ్చాయి. ఒకటి గెలిచింది. ఒక మ్యాచ్ డ్రా అయింది. ఇప్పుడు హెడింగ్లీలో ఓటమి తర్వాత, గౌతమ్ గంభీర్‌తోపాటు భారత జట్టుపైనా ఒత్తిడి ఉంది.**

### 5 సెంచరీలు చేసినా టీమిండియా ఓటమిపాలు..

8 సంవత్సరాల తర్వాత తిరిగి వచ్చిన అరంగేట్ర ఆటగాడు సాయి సుదర్శన్, కరుణ్ నాయర్‌లను మినహాయించి, బ్యాటింగ్ విభాగం అద్భుతంగా ఆకట్టుకుంది. టీం ఇండియా 5 సెంచరీలు చేసింది. అయినప్పటికీ ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. టెస్ట్ చరిత్రలో ఒక జట్టు 5 సెంచరీలు చేసినప్పటికీ ఓడిపోవడం ఇదే మొదటిసారి. లీడ్స్‌లో ఓటమి తర్వాత, ఎడ్జ్‌బాస్టన్‌లో జరగనున్న రెండవ టెస్ట్‌లో కొన్ని మార్పులు చూడవచ్చు. గంభీర్, గిల్ ప్లేయింగ్-11 నుంచి కొంతమంది ఆటగాళ్లను మినహాయించవచ్చు.

### బుమ్రాకు విశ్రాంతి?

రెండో టెస్ట్ జూలై 2న బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్‌లో ప్రారంభమవుతుంది. పనిభారం నిర్వహణ కారణంగా జస్‌ప్రీత్ బుమ్రాకు విశ్రాంతి ఇవ్వవచ్చు. బుమ్రా, కోచ్ గంభీర్ సిరీస్‌కు ముందే అతను మూడు మ్యాచ్‌లు మాత్రమే ఆడతాడని ధృవీకరించారు. బుమ్రాకు విశ్రాంతి ఇచ్చి టెస్ట్ సిరీస్‌లోని చివరి మూడు మ్యాచ్‌లకు అతన్ని తాజాగా ఉంచాలని భావిస్తే, భారత్ అతని స్థానంలో అర్ష్‌దీప్ సింగ్‌ను రంగంలోకి దించవచ్చు. అతను టెస్ట్ మ్యాచ్‌లలో అరంగేట్రం చేయవచ్చు.

### జడేజా, శార్దూల్ మధ్య ఎవరు ఔట్ అవుతారు?

రవీంద్ర జడేజా, శార్దూల్ ఠాకూర్ లను కలిసి ఆడించే వ్యూహాన్ని కూడా భారత్ పరిగణనలోకి తీసుకోవాలి. మొదటి టెస్ట్‌లో, లోతైన బ్యాటింగ్ లైనప్ కలిగి ఉండటానికి బౌలింగ్ విషయంలో భారత్ రాజీ పడింది. కానీ, శార్దూల్ పెద్దగా రాణించలేదు. రెండవ మ్యాచ్‌లో శార్దూల్ స్థానంలో నితీష్ రెడ్డిని భారత్ ఆడించవచ్చు. అతని స్థానంలో స్పెషలిస్ట్ బౌలర్‌ను కూడా ఎంపిక చేసుకోవచ్చు. నితీష్ ఆడకపోతే, శార్దూల్ స్థానంలో కుల్దీప్ యాదవ్‌కు అవకాశం ఇవ్వవచ్చు.

### ఆకాష్ దీప్ కు అవకాశం..

బుమ్రా విశ్రాంతి తీసుకుంటే, మహ్మద్ సిరాజ్ ఫాస్ట్ అటాక్‌కు నాయకత్వం వహిస్తాడు. అర్ష్‌దీప్ బహుశా అతనితో పాటు ఉంటాడు. మొదటి టెస్ట్‌లో ప్రసిద్ధ్ కృష్ణ బాగా రాణించలేదు. రెండు ఇన్నింగ్స్‌లలోనూ అతను వికెట్లు పడగొట్టాడు. కానీ, చాలా ఖరీదైనవాడిగా మారాడు. ఇటువంటి పరిస్థితిలో, ఆకాష్ దీప్‌కు అవకాశం ఇవ్వవచ్చు. స్వింగ్ పరిస్థితుల్లో అతను ప్రాణాంతకంగా నిరూపితమయ్యే ఛాన్స్ ఉంది.

### రెండో టెస్ట్ కు భారత సంభావ్య XI..

%యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రిషబ్ పంత్, కరుణ్ నాయర్, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, ఆకాశ్ దీప్, అర్ష్‌దీప్ సింగ్.

# టీ20ల్లో ప్రపంచ రికార్డు సృష్టించిన ముంబై ఇండియన్స్ మెంటర్!




**ముంబై ఇండియన్స్ మెంటర్ కీరన్ పోలార్డ్ 700 టీ20 మ్యాచ్‌లు ఆడిన తొలి ఆటగాడిగా ప్రపంచ రికార్డు సృష్టించాడు. %మీజ% 2025 టోర్నమెంట్‌లో ఈ మైలురాయిని అందుకున్నాడు. అతని 13668 పరుగులు %ు%20 చరిత్రలో మూడో అత్యధికం. పోలార్డ్‌కు దగ్గరగా ఉన్న ఆటగాళ్ళు కూడా 600 మ్యాచ్‌లు ఆడలేదు.**

టీ20 క్రికెట్‌లో వెస్టిండీస్ మాజీ క్రికెటర్, ముంబై ఇండియన్స్ మెంటర్ కీరన్ పొలార్డ్ కొత్త ప్రపంచ రికార్డు సృష్టించాడు. డల్లాస్‌లో జరిగిన మేజర్ లీగ్ క్రికెట్ (%మీజ% 2025) టోర్నమెంట్‌లోని 14వ మ్యాచ్‌లో ఆడటం ద్వారా పొలార్డ్ ప్రత్యేక ఘనత సాధించాడు.

శాన్ ఫ్రాన్సిస్కో యునికార్న్స్‌తో జరిగిన ఈ మ్యాచ్‌లో ఆడటం ద్వారా కీరన్ పొలార్డ్ టీ20 క్రికెట్‌లో 700 మ్యాచ్‌లు ఆడిన ప్రపంచంలోనే తొలి ఆటగాడిగా నిలిచాడు. ప్రత్యేకత ఏమిటంటే పొలార్డ్ తప్ప, ఏ ఆటగాడు టీ0 క్రికెట్‌లో 600 మ్యాచ్‌లు కూడా ఆడలేదు.

ఇదిలా ఉండగా వెస్టిండీస్, ముంబై ఇండియన్స్, ఎంఐ న్యూయార్క్, ట్రినిబాగో నైట్ రైడర్స్ సహా అనేక జట్లకు ఆడిన పొలార్డ్ ఇప్పుడు 700 మ్యాచ్‌ల మైలురాయిని చేరుకున్నాడు. ఈ ఏడు వందల మ్యాచ్‌లలో విండీస్ బ్యాట్స్‌మన్ 622 ఇన్నింగ్స్‌లలో బ్యాటింగ్ చేశాడు.

కీరన్ పొలార్డ్ 622 ఇన్నింగ్స్‌లలో 13668 పరుగులు చేశాడు, మొత్తం 9080 బంతులను ఎదుర్కొన్నాడు. దీంతో అతను %ు%20 క్రికెట్ చరిత్రలో అత్యధిక పరుగులు చేసిన ప్రపంచంలో మూడవ బ్యాట్స్‌మన్‌గా నిలిచాడు. క్రిస్ గేల్ (14562) ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉండగా, అలెక్స్ హేల్స్ (13730) రెండవ స్థానంలో ఉన్నాడు.

కీరన్ పొలార్డ్ తర్వాత, %ు%20 క్రికెట్‌లో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ఆటగాళ్లు డ్వేన్ బ్రావో (582), షోయబ్ (557), ఆండ్రీ రస్సెల్ (556), సునీల్ నరైన్ (551), డేవిడ్ మిల్లర్ (530), అలెక్స్ హేల్స్ (500). %ు%20 క్రికెట్‌లో 500 మ్యాచ్‌ల మైలురాయిని చేరుకున్న ఏడుగురు ఆటగాళ్లు వీరే.

# లీడ్స్ టెస్టులో ఓటమితో

# డబ్ల్యూటీసీ రేసులో దిగజారిన భారత్




**ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో మంగళవారం (జూన్ 24) ఇంగ్లాండ్ భారత్‌ను ఓడించి 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. లీడ్స్‌లోని హెడింగ్లీలో జరిగిన మ్యాచ్‌లో 371 పరుగుల లక్ష్యాన్ని 5 వికెట్ల నష్టానికి ఛేదించింది. ఓపెనర్ బెన్ డకెట్ 149 పరుగులు, జాక్ క్రౌలీ 65 పరుగులు చేసి టీమ్ ఇండియాను కష్టాల్లో పడేసింది. ఈ రెండింటి తర్వాత, జో రూట్ అజేయంగా 53 పరుగులు చేసి జట్టుకు విజయాన్ని అందించాడు. గత 9 టెస్ట్ మ్యాచ్‌లలో ఇది భారత్‌కు ఏడో ఓటమి.**

### డబ్ల్యూటీసీ కొత్త సైకిల్ పరిస్థితి..

ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ కొత్త సైకిల్‌లో భారత్ వర్సెస్ ఇంగ్లాండ్ మధ్య జరిగిన మొదటి టెస్ట్ మ్యాచ్ ఇది. ఈ ఓటమి భారత జట్టును నాల్గవ స్థానానికి నెట్టింది. ఇంగ్లాండ్ మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. బంగ్లాదేశ్, శ్రీలంక జట్లు కూడా టీమ్ ఇండియా కంటే ముందున్నాయి. వాస్తవానికి, 2025-27 వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ సైకిల్‌లో ఇప్పటివరకు రెండు టెస్ట్ మ్యాచ్‌లు మాత్రమే జరిగాయి. భారతదేశంపై ఇంగ్లాండ్ విజయం సాధించడానికి ముందు, బంగ్లాదేశ్, శ్రీలంక మధ్య జరిగిన మ్యాచ్ డ్రాగా ముగిసింది.

ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ కొత్త సైకిల్‌లో భారత్ వర్సెస్ ఇంగ్లాండ్ మధ్య జరిగిన మొదటి టెస్ట్ మ్యాచ్ ఇది. ఈ ఓటమి భారత జట్టును నాల్గవ స్థానానికి నెట్టింది. ఇంగ్లాండ్ మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. బంగ్లాదేశ్, శ్రీలంక జట్లు కూడా టీమ్ ఇండియా కంటే ముందున్నాయి. వాస్తవానికి, 2025-27 వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ సైకిల్‌లో ఇప్పటివరకు రెండు టెస్ట్ మ్యాచ్‌లు మాత్రమే జరిగాయి. భారతదేశంపై ఇంగ్లాండ్ విజయం సాధించడానికి ముందు, బంగ్లాదేశ్, శ్రీలంక మధ్య జరిగిన మ్యాచ్ డ్రాగా ముగిసింది.

### WTCలో టీమిండియా ప్రయాణం..

WTC 2019-21 పాయింట్ల పట్టికలో భారత్ అగ్రస్థానంలో నిలిచింది. ఫైనల్‌లో న్యూజిలాండ్ చేతిలో ఓడిపోయింది. ఆ తర్వాత 2021-23 WTC సైకిల్‌లో రెండవ స్థానంలో నిలిచింది. ఫైనల్‌లో ఆస్ట్రేలియా చేతిలో ఓడిపోయింది. WTC 2023-25 సైకిల్‌లో మూడవ స్థానంలో నిలిచింది. తొలిసారి టైటిల్ మ్యాచ్‌కు చేరుకోలేకపోయింది. గత ఎనిమిది టెస్టుల్లో ఆరు పరాజయాలు టీమిండియాకు భారీ నష్టాన్ని అందించాయి.

భారత్, ఇంగ్లాండ్ మధ్య జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో రెండో టెస్ట్ జూలై 2 నుంచి 6 వరకు బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్‌లో జరుగుతుంది. చివరి మూడు మ్యాచ్‌లు లార్డ్స్ (జూలై 10-14), మాంచెస్టర్ (జూలై 23-27), ది ఓవల్ (జూలై 31-ఆగస్టు 4)లలో జరుగుతాయి. ఇంగ్లాండ్‌లో జరిగే ఐదు టెస్ట్‌ల తర్వాత, ఈ ఏడాది చివర్లో భారత్ వెస్టిండీస్, దక్షిణాఫ్రికాతో రెండు మ్యాచ్‌ల సిరీస్‌ను స్వదేశంలో ఆడుతుంది. విండీస్‌తో జరిగే రెండు మ్యాచ్‌లు అహ్మదాబాద్, ఢిల్లీలో జరుగుతాయి. దక్షిణాఫ్రికాతో జరిగే మ్యాచ్‌లు కోల్‌కతా, గౌహతిలో జరుగుతాయి.

### ఆస్ట్రేలియా వర్సెస్ వెస్టిండీస్..

ఆస్ట్రేలియా తన ప్రచారాన్ని బుధవారం (జూన్ 25) వెస్టిండీస్‌తో ప్రారంభించనుంది. కంగారూ జట్టు మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో విండీస్ జట్టుతో తలపడనుంది. ఈ సిరీస్‌లోని మొదటి మ్యాచ్ జూన్ 25 నుంచి 29 వరకు బ్రిడ్జ్‌టౌన్‌లోని కెన్సింగ్టన్ ఓవల్‌లో జరుగుతుంది.

# పాకిస్థాన్, బంగ్లాదేశ్ కంటే అధ్వానంగా టీమిండియా!

## రోహిత్, గంభీర్ కారణమా?



**ఎన్నో ఆశలతో ఇంగ్లాండ్ గడ్డపై అడుగుపెట్టిన యంగ్ టీమిండియాకు తొలి టెస్టులోనే గట్టి ఎదురుదెబ్బ తగిలింది. లీడ్స్ వేదికగా జరిగిన తొలి టెస్ట్‌లో టీమిండియా 5 వికెట్ల తేడాతో పరాజయం చవిచూసింది. ఈ ఓటమితో టీమిండియా ఓ మూడు అత్యంత చెత్త రికార్డులను తన పేరిట లిఖించుకుంది. అందులో మొదటిది ఓ టెస్ట్ మ్యాచ్‌లో ఓ టీమ్ తరపున ఐదు సెంచరీలు నమోదైన తర్వాత కూడా ఆ జట్టు ఓడిపోవడం టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఇదే మొట్టమొదటి సారి. ఈ మ్యాచ్‌లో యశస్వి జైస్వాల్, శుబ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్ ఒక్కో సెంచరీ చేయగా, రిషభ్ పంత్ రెండు సెంచరీలు బాదాడు. మొత్తం ఐదు సెంచరీలో టీమిండియా తరపున నమోదయ్యాయి. ఇలా ఐదు సెంచరీలు నమోదు చేసి కూడా మ్యాచ్ ఓడిన చెత్త రికార్డును టీమిండియా సొంతం చేసుకుంది.**

ఇక రెండో చెత్త రికార్డ్.. 371 పరుగుల భారీ టార్గెట్‌ను డిఫెండ్ చేసుకోలేకపోయింది. ఇంగ్లాండ్ టెస్ట్ క్రికెట్ చరిత్రలో వాళ్లకు ఇది రెండో అతి పెద్ద ఛేజింగ్. 2022లో కూడా 378 పరుగులు సక్సెస్‌ఫుల్‌గా ఛేజ్ చేసిన రికార్డ్ కూడా మనపైనే ఉంది. ఇప్పుడు ఇంగ్లాండ్ టెస్ట్ క్రికెట్ చరిత్రలో రెండు అత్యధిక విజయవంతమైన ఛేజింగ్‌లు ఇండియాపై ఉన్నాయనే చెత్త రికార్డ్ మనకు వచ్చింది. ఇక మూడో చెత్త రికార్డ్ గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిది. అంతర్జాతీయ క్రికెట్‌లో ఓ 9 పెద్ద టీమ్స్ తమ చివరి 9 టెస్టుల్లో ఎన్ని మ్యాచ్‌లు గెలిచాయనే లిస్ట్ తీస్తే.. అత్యంత దారుణంగా టీమిండియా ఒకే ఒక టెస్ట్ గెలిచి అట్టడుగు స్థానంలో ఉంది. అంటే టీమిండియా ఆడిన చివరి 9 టెస్టు మ్యాచ్‌ల్లో కేవలం ఒక్క టెస్ట్ మాత్రమే నెగ్గింది. టీమిండియా కంటే పాకిస్థాన్, బంగ్లాదేశ్ కూడా మెరుగ్గా ఉండటం ఇక్కడ దారుణమైన అంశం. పాకిస్థాన్ తమ చివరి 9 టెస్టుల్లో 3 గెలిస్తే, బంగ్లాదేశ్ 2 మ్యాచ్‌లు గెలిచింది. శ్రీలంక సైతం 3 గెలిచింది. వెస్టిండీస్ కూడా 2 టెస్టులు గెలిచింది. అందరికంటే తక్కువగా టీమిండియా ఒకే ఒక టెస్ట్ గెలిచింది. అది కూడా బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలోని తొలి మ్యాచ్. ఆ తర్వాత మళ్లీ ఇప్పటి వరకు గెలవలేదు. ఒక చివరి ఎనిమిది మ్యాచ్‌లు చూసుకుంటే ఒక్కటంటే ఒక్క గెలుపులేదు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఆసీస్ 3-1తో మనపై గెలిచింది, అలాగే న్యూజిలాండ్ టీమిండియా మన దేశంలో 3-0తో వైట్ వాష్ చేసింది. ఇప్పుడు ఇంగ్లాండ్‌లో తొలి టెస్ట్ ఓటమి. ఇలా చివరి 9 మ్యాచ్‌ల్లో ఒకే ఒక్క విజయంతో టీమిండియా చివరి స్థానంలో ఉంది. ఇక ఈ టీమిండియా ఇంత దారుణ స్థితిలో ఉండేందుకు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, గిల్ కంటే ముందు టీమిండియా కెప్టెన్‌గా ఉన్న రోహిత్ శర్మదే అంటున్నారు ఫ్యాన్స్. ఎందుకంటే.. గిల్‌కు ఇది తొలి టెస్ట్, ఆ 9 మ్యాచ్‌ల్లో గెలిచిన ఒక్క మ్యాచ్ కూడా బుమ్రా కెప్టెన్సీలోనే టీమిండియా గెలిచింది.

CINIMA NEWS
https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం దినపత్రిక

## ఎన్టీఆర్ వార్-2.. ఇంకెప్పుడు సారూ?



టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్ ఇప్పుడు బాలీవుడ్ డెబ్యూకు సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. బీ టౌన్ స్టార్ హీరో హృతిక్ రోషన్ తో కలిసి వార్-2 మూవీలో లీడ్ రోల్ పోషిస్తున్నారు. స్టార్ బ్యూటీ కియారా అద్వానీ హీరోయిన్ గా యాక్ట్ చేస్తున్న ఆ సినిమాను బాలీవుడ్ ప్రముఖ దర్శకుడు అయాన్ ముఖర్జీ గ్రాండ్ గా తెరకెక్కిస్తున్నారు.యష్ రాజ్ ఫిల్మ్స్ పై యూనివర్స్ లో భాగంగా రూపొందుతున్న వార్-2ను ఆగస్టు 14వ తేదీన విడుదల చేస్తామని మేకర్స్ ఇప్పటికే అనౌన్స్ చేశారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతుండగా.. ఇంకాస్త షఉటింగ్ పెండింగ్ ఉందని టాక్ వినిపిస్తోంది. కొన్ని సీన్స్ ను ఇప్పుడు మేకర్స్ షఉట్ చేస్తున్నారని సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.హృతిక్- తారక్ తో ఓ సాంగ్ ను చిత్రీకరించేందుకు మేకర్స్ సిద్ధమవుతున్నారని తెలుస్తోంది. ఆ సాంగ్ తో సినిమాకు వావ్ ఫ్యాక్టర్ ను యాడ్ చేయాలని మేకర్స్ చూస్తున్నారట. జులై ఫస్ట్ వీక్ లో చిత్రీకరించనున్నారని సమాచారం. ఇప్పటికే టీజర్ ను రిలీజ్ చేయగా.. అనుకున్నంత స్థాయిలో ఆడియన్స్ అండ్ ఫ్యాన్స్ నుంచి రెస్పాన్స్ రాలేదని చెప్పాలి.హై ఎండ్ యాక్షన్ అండ్ విజువల్స్ ఉన్నప్పటికీ.. తెలుగులో బజ్ ఎక్కువగా క్రియేట్ అవ్వలేదు. దీంతో సినిమాను ఫుల్ గా ప్రమోట్ చేయాల్సి ఉంది. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో వార్ -2 మూవీకి ఏకైక ఆకర్షణ జూనియర్ ఎన్టీఆర్. అందుకే దక్షిణాది వ్యూహాన్ని త్వరగా మేకర్స్ అమలు చేయాలి. సినిమాను ఫుల్ గా ప్రమోట్ చేయాలి.ఎందుకంటే డైరెక్టర్ కు నార్త్ లో ఉన్నంత బ్రాండ్ వాల్యూ సౌత్ లో ఉండదు. కాబట్టి ఎన్టీఆరే మెయిన్ పిల్లర్ గా మూవీని ప్రమోట్ చేయాల్సిన అవసరం ఉంది. ఇంకా రిలీజ్ కు నెల పైన ఉంది. అందుకే ప్రమోషన్స్ లో వేగం పెంచాలి. తెలుగు ప్రేక్షకుల్లో హైప్ క్రియేట్ చేయకపోతే.. మార్కెట్ విషయంలో ఇబ్బందులు ఎదురవుతుందని చెప్పడంలో డౌట్ అక్కర్లేదు.అదే సమయంలో వార్-2 మూవీ రిలీజ్ అయ్యే రోజు కూలీ మూవీ కూడా సందడి చేయనుంది. కోలీవుడ్ సూపర్ స్టార్ రజినీకాంత్, స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ కాంబోలో రూపొందుతున్న ఆ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. మూవీ కచ్చితంగా హిట్ అవుతుందనే ధీమాను మేకర్స్ ప్రమషన్స్ తో క్రియేట్ చేశారు. కాబట్టి వార్-2 మేకర్స్ కూడా సందడి చేయాల్సిందే. ఇంకెప్పుడూ సారూ అంటూ నెటిజన్లు అడుగుతున్నారు.

## ఆ హీరోయిన్ వరుస ఆఫర్లతో ఎక్కడా తగ్గట్లేదుగా



సినీ ఇండస్ట్రీలో ఎవరికెప్పుడు అదృష్టం కలిసొస్తుందో ఎవరూ చెప్పలేం. అందుకే ఇండస్ట్రీలో ప్రతీ వారం స్టార్లు మారుతూ ఉంటారని. ఒక వారం ఒకరు విన్నర్ అయి స్టార్ గా నిలిస్తే, ఇంకోవారం ఇంకొకరు స్టార్ అవుతారు. ఎవరెప్పుడు, ఎలా స్టార్లుగా మారతారనేది ఎవరూ ఊహించలేం. అలా ప్రేమలు సినిమాతో ఓవర్ నైట్ స్టార్ అయిపోయింది ఆ సినిమాలో నటించిన మమిత బైజు.ప్రేమలు సినిమా తర్వాత మమిత క్రేజ్ ఒక్కసారిగా పెరిగిపోయింది. ఆ సినిమా కంటే ముందు మమిత మలయాళంలో పలు సినిమాలు చేసినప్పటికీ వాటన్నింటితో రాని క్రేజ్ ప్రేమలు సినిమాతో వచ్చింది. కేవలం మలయాళంలో కాకుండా ఆ సినిమా రిలీజైన ప్రతీ భాషలోనూ అమ్మడికి ఫ్యాన్స్ ఏర్పడ్డారు. అందులో భాగంగానే మమితకు ఆఫర్లు క్యూ కడుతున్నాయి.అమ్మడు కూడా క్రేజ్ ఉన్నప్పుడే వరుస పెట్టి సినిమాలు చేయాలనే ఉద్దేశంతో తనకు వచ్చిన ఆఫర్లలో ది బెస్ట్ సెలెక్ట్ చేసుకుంటూ కెరీర్లో ముందుకు దూసుకెళుతోంది. ప్రేమలు సినిమా మమిత కెరీర్ ను ఎంతగా మార్చిందంటే ఆ సినిమా తర్వాత ఏకంగా తనకు సూర్య, విజయ్ లాంటి హీరోలతో నటించే ఛాన్సులు తెచ్చి పెట్టేంత. విజయ్ నటిస్తున్న ఆఖరి సినిమా జన నాయగన్ లో మమిత కీలక పాత్ర పోషిస్తున్న సంగతి తెలిసిందే.వెంకీ అట్లూరి దర్శకత్వంలో వస్తోన్న సూర్య46లో ఏకంగా సూర్య సరసన నటిస్తోంది. వీటితో పాటూ ప్రదీప్ రంగనాథన్ తో కలిసి డ్యూడ్ సినిమా చేస్తోంది. ఆల్రెడీ చేస్తున్న ఇరండు వానం రిలీజ్ కు రెడీ అయింది. ఇక రీసెంట్ గా ప్రేమలు సినిమాలో అమూల్ డెవిస్ పాత్రలో కనిపించిన సంగీత్ ప్రతాప్ తో కలిసి ఓ సినిమా చేయడానికి మమిత గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది మమిత. ఈ సినిమా పూర్తి స్థాయి ప్రేమ కథా చిత్రంగా రాబోతుంది. ప్రేమలు తర్వాత మలయాళ, తమిళ సినిమాల్లో బాగా బిజీగా మారిన మమిత, సూర్య46 తర్వాత తెలుగు లో కూడా బిజీ అయ్యే అవకాశాలున్నాయి.

## ఫోటో క్లిక్




## థగ్ లైఫ్ ఓటీటీ.. లేటెస్ట్ అప్డేట్ ఏంటి?



ప్రముఖ నటుడు కమల్ హాసన్ లీడ్ రోల్ లో నటించిన మూవీ థగ్ లైఫ్. దిగ్గజ దర్శకుడు మణిరత్నం దర్శకత్వం వహించిన ఆ సినిమా జూన్ 5వ తేదీన వరల్డ్ వైడ్ గా రిలీజ్ అయింది. అయితే కమల్ హాసన్, మణిరత్నం కాంబో మూడు దశాబ్దాల తర్వాత రిపీట్ కావడంతో సినీ ప్రియుల్లో, ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.కానీ సినిమా దారుణంగా నిరాశపరిచింది. కనీస అంచనాలు కూడా అందుకోలేకపోయింది. డైరెక్టర్ అనేక విమర్శలు ఎదుర్కొన్నారు. మూవీ వల్ల డిస్ట్రిబ్యూటర్లకు భారీ నష్టాలు వచ్చినట్లు ఇప్పటికే వార్తలు వచ్చాయి. అయితే ఓటీటీ డీల్ వల్ల థగ్ లైఫ్ నిర్మాతలు కమల్ హాసన్, మణిరత్నం వల్ల నష్టపోనున్నారని కొద్ది రోజులుగా టాక్ వినిపిస్తోంది.ఎందుకంటే.. థగ్ లైఫ్ రిలీజ్ కు ముందే డిజిటల్ స్ట్రీమింగ్ హక్కుల్ని ప్రముఖ ఓటీటీ నెట్ ఫ్లిక్స్ సొంతం చేసుకుంది. రూ.130 కోట్ల భారీ ధరకు డీల్ కుదుర్చుకుంది. మూవీ రిలీజ్ అయిన 8 వారాలకు సినిమాను స్ట్రీమింగ్ చేస్తామని తెలిపింది. కానీ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చాక రిజల్ట్ చూసి.. ఒప్పందాన్ని పూర్తిగా సవరించిందిఎనిమిది వారాల బదులు నాలుగు వారాలకే మూవీని అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించుకుంది. సినిమా పెద్దగా ఆడకపోవడంతో ధరను రూ. 110 కోట్లకు తగ్గించాలని నెట్ ఫ్లిక్స్.. మేకర్స్ తో చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. ముందుకు అనుకున్న ఒప్పందం ప్రకారం చెల్లించలేమని, రూ.20 కోట్ల కోత విధించింది ఓటీటీ సంస్థ.మేకర్స్ కూడా ఒప్పుకున్నారని సమాచారం. అయితే సినిమా పేలవమైన ప్రదర్శన కారణంగా రూ. 20 కోట్లు నష్టపోయారు. సినిమాకు నిర్మాతలుగా వ్యవహరించిన కమల్ హాసన్, మణిరత్నం ఓటీటీ డీల్ తో భారీగా లాస్ అయ్యారు. జులై మొదటి వారంలో థగ్ లైఫ్ మూవీ స్ట్రీమింగ్ కు రానుందని సినీ వర్గాల్లో టాక్.ఇక మూవీ విషయానికి వస్తే, రంగరాయ శక్తిరాజు (కమల్ హాసన్) ఓ గ్యాంగ్ స్టర్. అయితే అనుకోకుండా తండ్రిని కోల్పోయిన అమర్ (శింబు) అనే కుర్రాడిని పెంచుకుంటాడు. తన ముఠాకు అమర్‌ను నాయకుడిగా చేస్తాడు. దీన్ని అదే ముఠాలోని ఇతర సభ్యులు జీర్ణించుకోలేకపోతారు. ఇంతలోనే శక్తిరాజును చంపాలని అనకుంటారు. మరి చివరికి ఏం జరిగిందనేది సినిమా.

## మహేష్ బాబు అనగనగా ఏమన్నాడంటే..!



సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం రాజమౌళి దర్శకత్వంలో సినిమాను చేస్తున్నాడు. ఈ సినిమా కోసం ఫ్యాన్స్‌తో పాటు పాన్ ఇండియా ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. రాజమౌళి సినిమా అంటేనే చాలా ఆలస్యం అవుతుంది. మహేష్ బాబు సినిమా కోసం ఏకంగా ఏడాది పాటు స్క్రిప్ట్ వర్క్ చేసిన రాజమౌళి, ప్రీ ప్రొడక్షన్ వర్క్ కోసం మరికొన్నాళ్లు తీసుకున్నాడు. ఎట్టకేలకు షఉటింగ్ ప్రారంభించిన రాజమౌళి బ్యాక్ టు బ్యాక్ షెడ్యూల్స్‌ను చేస్తున్నాడు. గత నెలలో సమ్మర్ హాలీడేస్‌ను తీసుకున్న విషయం తెల్సిందే. తిరిగి షఉటింగ్ ప్రారంభంకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రియాంక చోప్రా కూడా హైదరాబాద్ వచ్చింది. దాంతో మహేష్ బాబు, ప్రియాంక చోప్రా కాంబోలో సన్నివేశాలతో పాటు, పాట చిత్రీకరణ ఉండే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.మహేష్ బాబు తనకు నచ్చిన సినిమాల గురించి, తన సన్నిహితుల సినిమాల గురించి అప్పుడప్పుడు సోషల్ మీడియా ద్వారా స్పందించడం మనం చూస్తూనే ఉంటాం. కేవలం తెలుగు సినిమాలకు మాత్రమే కాకుండా ఇతర భాషల సినిమాలకు కూడా తన రివ్యూను ఇస్తూ ఉంటాడు. ఇటీవల బాలీవుడ్ మెగాస్టార్ ఆమీర్ ఖాన్ నటించిన సితారే జమీన్ పర్ సినిమాను ప్రశంసిస్తూ ట్వీట్ చేశాడు. మంచి కాన్సెప్ట్‌తో వచ్చిన సినిమా అంటూ అభినందించాడు. అంతే కాకుండా అంతా చూడాల్సిన సినిమా అని కూడా చెప్పుకొచ్చాడు. ఇలాంటి కాన్సెప్ట్‌లతో సినిమాను చేయడం అనేది గొప్ప విషయం అన్నట్లుగా చెప్పుకొచ్చిన మహేష్ బాబు తాజాగా తెలుగు సినిమాకు రివ్యూ ఇచ్చాడు.చాలా రోజుల క్రితం విడుదల అయిన 'అనగనగా..' సినిమాకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది. ఈటీవీ విన్ ద్వారా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమాను థియేట్రికల్ రిలీజ్ చేయాలని కూడా చాలా మంది అన్నారు. ఇలాంటి సినిమాలను ఓటీటీ ద్వారా కంటే థియేట్రికల్ రిలీజ్ చేసి ఉంటే బాగుండేదనే అభిప్రాయం చేసిన వారు చాలా మంది ఉన్నారు. అందుకే లిమిటెడ్ థియేటర్‌లలో ఓటీటీ స్ట్రీమింగ్ తర్వాత రిలీజ్ చేసిన విషయం తెల్సిందే. జనాలు ఈ సినిమా గురించి మరచి పోతున్న సమయంలో మహేష్ బాబు ఈ సినిమా గురించి స్పందించడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించారు.సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ ద్వారా మహేష్ బాబు స్పందిస్తూ... అనగనగా సినిమా చాలా చక్కగా చెప్పడిని మంచి కథ. భావోద్వేగాలతో కూడిన ఈ సినిమా బాగుంది. మీరు తప్పకుండా సమయం వ్యచ్చించి చూడదగ్గ సినిమా. సుమంత్‌తో పాటు మొత్తం యూనిట్ సభ్యుల ప్రయత్నం అభినందనీయం. వారికి నా అభినందలు తెలియజేస్తున్నాను అంటూ ట్వీట్ చేశాడు. ఈటీవీ విన్‌లో ఈ సినిమాకు మంచి స్పందన దక్కింది. అత్యధిక వ్యూస్‌ను సొంతం చేసుకున్న సినిమాగా నిలిచింది. సినిమా కు ఇప్పుడు మహేష్ బాబు రివ్యూ ఇవ్వడంతో కచ్చితంగా సినిమా కు మరోసారి ఈటీవీ విన్‌లో మంచి స్పందన దక్కడం ఖాయం అని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339